
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 27, నవంబర్ 2023 | 16 పేజీలు





2లో...

## హింసా వాద రాజకీయాలు చేస్తున్న బీజేపీని ఓడించండి

- ప్రజారాజ్య పునర్నిర్మాణం చేయండి
- 19 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించండి
- సీపీఎం జాతీయ కార్యదర్శి ఏచూరి



# శైవ క్షేత్రాలకు పోటెత్తిన.. భక్తజనం

వైభవోపేతంగా జ్వాలాతోరణ మహోత్సవం

2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాల కు శివభక్తులు పోటెత్తారు. ఆ పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీక పౌర్ణమి ఆదివారం రావడంతో భక్తులకు శైవక్షేత్రాల వద్ద బారులు తీరారు. భక్తులు ఉదయాన్నే పుణ్య స్నానం ఆచరించి తడిబట్టలతో శివాల యాల చుట్టూ ప్రదక్షణ గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం శివాలయాల్లో కార్తీక దీపాలను వెలిగించారు.



# బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చే సమయం ఆసన్నం

- బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కేసీఆర్ ఆయన మాఫియా ఎమ్మెల్యేలపై విచారణ జరుపుతాం
- కాళేశ్వరం జాతీయ ప్రాజెక్టు కావాలనే విషయంలో ఏనాడు ప్రధానమంత్రిని కేసీఆర్ కలవలేదు
- కాంగ్రెస్, కేసీఆర్ మధ్య డీల్ కుదిరింది, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లే
- ఎస్సీ వర్గీకరణ చేయడానికి తాము కట్టుబడి ఉన్నాము
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా

భువనగిరి, ప్రభాతవార్త :

తెలంగాణ శాసనసభకు జరుగుతున్న ఎన్నికల రణరంగంలో ప్రచార ఘట్టం దగ్గర పడ్డ నేపథ్యంలో బీజేపీ అగ్రనేత కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆ పార్టీ అభ్యర్థుల గెలుపుకై ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. భువనగిరి, ఆలేరు బీజేపీ అభ్యర్థులైన గూడూరు నారాయణరెడ్డి, పడాల శ్రీనివాస్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలని, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు తెలంగాణ ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. వేలకోట్ల అవినీతి అక్రమాలకు పాల్పడ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన మాఫియా ఎమ్మెల్యేలను బీజేపీ అధికారంలోకి రాగానే విచారణ జరిపి జైలుకు పంపిస్తామని కేంద్ర హోం మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా

2 లో..



2లో...

# రైతులు, కూలీలపై.. ఫోకస్

- మేనిఫెస్టోల్లో రైతులకు పెద్దపీట
- అన్నదాతలను ఆకర్షించేలా అడుగులు
- రైతులు, కూలీలను ప్రసన్నం చేసుకుంటున్న అభ్యర్థులు

ప్రభాతవార్త, సూర్యాపేట

భారతదేశంలో నూటికి 60-70 శాతం వరకు రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వ వ్యవసాయ రంగ అభివృద్ధికి కేంద్ర, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నూతన సంస్కరణలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయి. వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి, వ్యవసాయ రంగ బలోపేతానికి పాలకులు కృషి చేస్తున్నారు. రైతుల సంక్షేమానికి పలు రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. వ్యవసాయ రంగంలో

## ఎన్నికలు సజావుగా జరిగేవిధంగా చూడాలి : బాలసుబ్రమణ్యం

నార్కట్‌పల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త

ఈ నెల 30వ తేదీన జరుగనున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో భాగంగా మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల ఎన్నికల జెనెరల్ అబ్జర్వర్ ఎన్.బాలసుబ్రమణ్యం ఆదివారం మండల కేంద్రంలోని 144, 145,148,146 పోలింగ్ స్లేషన్ ఎంపిపి స్కూల్‌లో ఏర్పాటు చేసిన

2లో...



# బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చే సమయం ఆసన్నం

(మొదటి పేజీ తరువాయి..)



అన్నారు. కాళేశ్వరం ప్రజాఎక్టు జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని, ఏనాడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలవలేదని, ఆయన దృష్టికి తీసుకురాలేదని స్పష్టం చేశారు. అబద్ధపు ప్రచారాలతో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతిష్ట పాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్న కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలో

జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. యాదద్రి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. అమరవీరుల ఆత్మ బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణలో నిరుద్యోగులను, మహిళలను అన్ని వర్గాల ప్రజలను బీఆర్ఎస్ సర్కార్ మోసం దగా చేసిందని అన్నారు. భూదానోద్యమాన్ని పోచంపల్లిలో వినోబాభావే ప్రారంభిస్తే కేసీఆర్ ముఖ్యమంత్రి అయి భూముల కబ్జా ఉద్యమాన్ని చేస్తున్నాడని, వేల కోట్ల రూపాయల విలువ గల భూములను కేసీఆర్ ఆయన మాఫియా ఎమ్మెల్యేలు కబ్జా చేస్తున్నారని, కేంద్ర హోం మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చే సమయం ఆసన్నమైందని, కేసీఆర్ జూట మాటలు ఇక ప్రజలు వినే స్థితిలో లేరని అన్నారు. మిషన్ కాకతీయలో కుంభకోణం మియాపూర్ భూముల కుంభకోణం, ఔటర్ రింగ్ రోడ్‌లో కుంభకోణం, కాలేశ్వరం ప్రాజెక్టులో 40వేల కోట్ల కుంభకోణం, మద్యం టెండర్లలో కుంభకోణానికి పాల్పడ్డారని అమిత్ షా తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య డీల్ కుదిరిందని, ఆ డీల్లో తెలంగాణలో కేసీఆర్ ముఖ్యమంత్రి, కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి ఉండాలని ఆ రెండు పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం అని బీజేపీ అగ్రనేత అన్నారు. కేస్ కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీఆర్ఎస్‌కి ఓటేసినట్లే, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొంతమంది గెలిచిన వారు గతంలో బీఆర్ఎస్‌లో చేరినట్లుగానే ఈసారి కూడా చేర్తారని అమిత్ షా స్పష్టం చచేశారు. బీజేపీని అధికారంలోకి తీసుకువస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ చేయడానికి తమ పార్టీ కట్టుబడి ఉందని, అధికారంలోకి వచ్చిన వెంటనే డీజీల్, పెట్రోల్‌పై ఉన్న వ్యాట్‌ను పూర్తిగా తగ్గిస్తామని, రైతు పెట్టుబడికి తగ్గట్టుగా లాభాన్ని అందిస్తామన్నారు. ప్రనతి సంవత్సరం మహిళలకు నాలుగు సిలిండర్లు అందిస్తామన్నారు. ఎంఐఎంను సంకలో ఏసుకొని కేసీఆర్ వారి చేతుల్లో కీలుబొమ్మగా మారాడని విమర్శించారు. అయోధ్యలో రామ మందిరాన్ని పూర్తి చేశామని, త్వరలో రాముని ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రధానమంత్రి చేపట్టనున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకువస్తే తెలంగాణకు మంచి కల్పిస్తామని, అందులో భాగంగా భువనగిరి, ఆలేరు బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అమిత్ షా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బహిరంగ సభకు భోనగిరి ఆలేరు నియోజకవర్గాల నుండి వేలాది మంది తరలివచ్చారు. హైదరాబాదు నుండి హెలికాప్టర్‌లో వచ్చిన అమిత్ షా పట్టణ శివారులోని తెలిపాడు వద్ద దిగి రోడ్డు మార్గాన కార్లు సభాస్థలికి చేరుకోగానే ఆ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. భువనగిరి, ఆలేరు పార్టీ అభ్యర్థులు, జిల్లా పార్టీ నాయకులు గూడూరు నారాయణ రెడ్డి, పడాల శ్రీనివాస్ గౌడ్, జిలనఆల పార్టీ అధ్యక్షులు ఈవి శ్యాం సుందర్‌రావు, జిల్లా ఇంచార్జి శ్రీకాంత్ కేంద్ర హోం మంత్రిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సభలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, మాజీ ఎంపీ బూర నరసయ్య గౌడ్, నర్ల నర్సింగరావు, పాశం భాస్కర్, చందా మహేందర్, మాయ దశరథ, రత్నపురం బలరాం, రత్నపురం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# రైతులు, కూలీలపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

వినూత్న పద్దతులు, యాంత్రీకరణకు శ్రీకారం చుట్టడంతో వ్యవసాయ రంగం కొత్త పుంతలు తొక్కుతుంది. రైతు లేనిది రాజ్యం లేదని పాలకులు పేర్కొంటున్న సంగతి తెలిసిందే. దేశానికి వెన్నుముక అయిన రైతాంగాన్ని ఆదుకోవడం, వారి సంక్షేమానికి పాటుపడడమే తమ లక్ష్యమంటూ పాలకులు వేదికలపై ఉపన్యాసాలు ఇవ్వడం సర్వసాధారణం. అన్నదాతలు ఆరుగాలం శ్రమించి పంటలు పండించి ప్రజల ఆకలి తీరుస్తున్నారు. దేశంలో వ్యవసాయ ఉత్పత్తులను పెంచి అన్నపూర్ణగా మారుస్తున్నారంటే వెనుక రైతన్న కృషి ఎంతగానో ఉంది. ఈ నేపథ్యంలో పాలకులు కూడా అన్నదాతల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. రైతు లేనిదే రాజ్యం లేదనే సంకల ్పంతో ఈ ఎన్నికల్లో వివిధ పార్టీల అభ్యర్థులు రైతులు, కూలీల ఓట్లపై దృష్టిసారించారు. వారిని తమ వైపు తిప్పుకునేలా, ఓట్లు వేయించుకునేలా చర్యలు చేపట్టారు. ఆయా పార్టీలు ప్రకటించిన మేనిఫెస్టోల్లో కూడా రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయా పార్టీల అభ్యర్థులు రైతులు, కూలీలను ప్రసన్నం చేసుకుంటున్నారు. వానాకాలం వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పొద్దస్తమానం రైతులు వ్యవసాయ క్షేత్రాల్లో పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో ఆయా పార్టీల అభ్యర్థులు, నాయకులు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి రైతులు, కూలీలను కలుస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు వ్యవసాయ కూలీలంతా వ్యవసాయ పనుల్లో మునిగి తేలుతున్నారు. అయినప్పటికీ పార్టీల అభ్యర్థులు పట్టువదలని విక్రమార్కుల్లా వారిని కలిసి ఓట్లు వేయాలని ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికే 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్న విషయాన్ని ప్రచారం చేస్తుంది. రైతుబంధు, రైతు భీమా పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. తిరిగి అధికారంలోకి వస్తే రైతుబంధు కింద అందజేసే సహాయాన్ని ఎకరానికి ఏటా రూ. 16 వేలు పెంచుతామని బిఆర్ఎస్ మేనిఫెస్టోలో పేర్కొంది. రైతుల సంక్షేమమే బిఆర్ఎస్ ధ్యేయమంటూ ప్రచారం చేస్తుంది. అధికారంలోకి వస్తే రైతు భరోసా పేరుతో ఒక్కొక్క రైతుకు ఏడాదికి రూ. 15 వేలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో పేర్కొంది. రైతు భరోసా కింద కౌలు రైతులకు రూ. 15 వేలు పెట్టుబడి సాయం అందిస్తామన్నారు. వ్యవసాయ, ఉపాధి కూలీలకు ప్రతి సంవత్సరం రూ. 12 వేలు ఆర్థిక సహాయం ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు. పంటలన్నింటికి మద్దతు ధర, వరికి క్వింటాలుకు రూ. 500 బోనస్, రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని, పోడు భూముల రైతులకు యాజమాన్య హక్కులు కల్పిస్తామని, రైతు కమీషన్ ఏర్పాటు చేసి నూతన వ్యవసాయ విధానాన్ని అమలు చేస్తామని, రైతులకు కాంగ్రెస్ నాయకులు భరోసా ఇస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా చిన్న, సన్నకారు రైతులకు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసుకునేందుకు రూ. 2500 ఆర్థిక సహాయం అ ందజేస్తామని బిజెపి మేనిఫెస్టోలో పేర్కొంది. వరికి రూ. 3100 మద్దతు ధర ఇస్తామని, ఉచిత పంటల భీమా పథకాని ్న ప్రకటించింది. ఆసక్తి కలిగిన రైతులకు దేశీయ ఆవులను ఉచితంగా అందిస్తామని మేనిఫెస్టోలో పేర్కొని ఎన్నికల్లో ప్రచారం కొనసాగిస్తుంది. రైతుల సంక్షేమమే బిజెపి లక్ష్యమంటూ రైతులను ఆకర్షించేలా అడుగులు వేస్తుంది. వామపక్షాలు కూడా రైతులు, వ్యవసాయ కూలీల ఓట్లను తమకు అనుకూలంగా మల్చుకునేలా మేనిఫెస్టో ప్రకటించి ప్రచారం కొనసాగిస్తుంది. ఒకేసారి రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని సీపీఎం మేనిఫెస్టోలో పేర్కొంది. రైతులు పండించిన పంటలపై 80 శాతం రుణాలు ఇచ్చి గోడౌన్ సౌకర్యం కల్పించనున్నట్లు, పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని సీపీఎం మేనిఫెస్టోలో పేర్కొంది. పంటల భీమా, కౌలు, పోడు తదితర రైతులందరికీ రూ. 5 లక్షలు రైతుభీమా సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేసింది. మరెన్నో రైతు సమస్యలను పరిష్కరిస్తామని పాలకులపై పోరు సాగిస్తామని సీపీఎం మేనిఫెస్టోలో పేర్కొంది. సీపీఐ కూడా రైతుల పక్షాన పోరాడుతామని, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని మేనిఫెస్టోలో స్పష్టం చేసింది. ఈ ఎన్నికల్లో ఒక వైపు యువత, మరో వైపు మహిళల ఓట్లు కీలకం అనుకున్నప్పటికీ ప్రస్తుతం రైతులు, కూలీల ఓట్లు కూడా అత్యంత కీలకం కావడంతో ఆయా పార్టీల అభ్యర్థులు వారిని ప్రసన్నం చేసుకుంటున్నారు. ప్రధానంగా రైతులు, కూలీలపై దృష్టిసారించి వారిని ఆకర్షించేలా అడుగులు వేస్తున్నారు.

# హింసా వాద రాజకీయాలు చేస్తున్న బీజేపీని ఓడించండి

భువనగిరి ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ భువనగిరి పట్టణంలోని సాయిబాబా గుడి నుంచి భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఈ రోడ్ షోకి సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారం ఏచూరి ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడడం జరిగింది. ఆదివారం షో కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అధ్యక్షతన జరిగింది. సీతారాం ఏచూరి మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం దేశంలో అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల ఆర్థిక పరిస్థితి 11 శాతానికి దిగజారిపోయిందని అన్నారు. ధనవంతుల ఆదాయం 25 శాతం పెరిగిందని వారు అన్నారు. దేశంలో బీజేపీ హింసాత్మకమైన పాలనను కొనసాగిస్తుందని, బీజేపీ ప్రభుత్వం ప్రజలను మతోన్మాదానికి గురి చేస్తున్నదని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని వారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకొని భువనగిరిలో తెలంగాణ సాయుధ పోరాట మహాసభ జరుపుకుని దేశానికే దిక్సూచిగా నిలిచిన భువనగిరి గడ్డ అని అన్నారు. ఇలాంటి వారసత్వం కలిగిన భువనగిరి ప్రాంతాన్ని పోరాటాల ఆదర్శంగా దేశ ప్రజలందరూ కూడా ఆలోచన చేయాలని, దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం పూర్తిగా నిర్వీర్యం అయిందని, లౌకిక శక్తులైన కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులను ఓట్లు వేసి గెలిపించాలని వారన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కార్పొరేటు శక్తులకు ఊడిగం చేస్తున్నదని, గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, దేశంలో నిరుద్యోగం, పేదరికం పెరిగిపోయిందని, తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వ పాలన గాలికి వదిలేసి అవకాశవాద రాజకీయాలు చేసిందని వారు అన్నారు. ఈ రాష్ట్రంలో ఎవరు ఏ పార్టీలో చేరుతున్నారో ఏ పార్టీలో ఉంటున్నారో తెలియని పరిస్థితి అని వారన్నారు. విధులు నియామకాల కోసం తెచ్చుకున్న తెలంగాణ కేవలం మాటలకే పరిమితమైందని, తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగం చాలా ఉన్నదని వారు అన్నారు. ప్రభుత్వం దేశ రక్షణ కోసం ప్రజాస్వామ్య రక్షణ కోసం, హక్కుల కోసం పోరాటం చేసే సిపిఎం పార్టీ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారని, ప్రజలు ఆలోచన చేసి ఓట్లు వేసి గెలిపించవలసిన అవసరం ఉన్నదని వారు అన్నారు. 19 నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టిపల్లి అనురాధ, భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ, మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, మంగా నర్సింహులు, దాసరి పండు, మేక అశోక్ రెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిలు గడ్డం వెంకటేష్, వనం రాజు, సిపిఎం సీనియర్ నాయకులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మండలాల కార్యదర్శిలు, ప్రజా సంఘాల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేవిధంగా చూడాలి - బాలసుబ్రమణ్యం

(మొదటి పేజీ తరువాయి..)

పోలింగ్ బూత్‌లను ఆయన పరిశలించారు.అన్ని వసతులు కలిగి ఉన్నాయా లేదా అని పరిశీలించారు, బిఎల్‌ఓల వద్ద ఉన్న ఓటర్ లిస్టును మరియు ఇప్పటివరకు పంపిణీ చేసిన ఓటర్ స్లిప్పులను వెరిఫై చేయడంతో పాటు ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంచనీ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా చేపట్టవలసిన పలు జాగ్రత్తలను కూడా సూచించారు.కార్యక్రమంలో స్థానిక తహశిల్దార్ పద్మ, ఎంపిడిఓ యాదగిరి, ఎస్సై డి.సైదాబాబు, ఏఈపిఆర్ మోహన్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తజనం

(మొదటి పేజీ తరువాయి..)

శివాలయాల వద్ద సాయంత్రం వేళ జ్వాలతోరణ కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. శివపార్వతులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో ఆశీనులను చేశారు. అనంతరం దేవాలయంలోని శివలింగాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# కెటిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడమే కెసిఆర్ ధ్యాస

*మర్రిగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త*

సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు అమలను సమర్థవంతంగా అమలు చేయకుండా కెసిఆర్ ప్రభుత్వం స్వాహా చేసిందని, కెటిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడమే సీఎం కెసిఆర్ ధ్యాస అని ఇటీవలే బిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరిన సీనియర్ నాయకులు, అజిలాపురం మాజీ సర్పంచ్ నేనావత్ లాలూనాయక్ విమర్శించారు. ఆదివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో అమలు చేయని పకాలను ప్రస్తుతం హడావిడి ఇచేస్తూ మరోసారి మరోసారి అధికారంలోకి రావడానికి ప్రజలను మభ్యపెడుతున్నాడని ఆరోపించారు. అనంతరం గ్రామశాఖ అధ్యక్షుడు రామిని వెంకటరెడ్డి మాట్లాడుతూ యాసంగి వరి ధాన్యంలో రైతులకు పూర్తి నష్టం కలిగించిన అధికారులపై మండల కేంద్రంలో ధర్నాలు చేసినప్పటికీ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు అయిన ఎంపిపి, జడ్పీటీసీ, స్థానిక మండల టిఆర్ఎస్ నాయకులు మద్దతు ఇవ్వదు లేదు సరి కదా ఏ ముఖం పెట్టుకుని రైతుల ఓట్లు అడగడానికి వస్తున్నారని ఆయన విమర్శించారు. మునుగోడులో



ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కలకొండ రాజు, వార్డు సభ్యులు రామిని కృష్ణారెడ్డి, వడ్త్యా కోటేష్, వసంత, లక్ష్మణ్, విజయేందం రెడ్డి, మహేష్, పద్మ, శ్రీకాంత్, మహేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎసిపిగా నడిగూడెం వాసి

*నడిగూడెం, నవంబర్ 26 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన చాపల చంద్రశేఖర్ రాచకొండ కమీషనరేట్‌లో ఎసిపిగా ఆదివారం ఉద్యోగ భాద్యతలు స్వీకరించారు. ఆయన ఎస్ఐగా ఉద్యోగంలో చేరి అంచెలంచెలుగా ఉన్నత స్థాయికి ఎదిగారు. పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో ఆయన పనిచేశారు. ఎసిపిగా చంద్రశేఖర్ భాద్యతలు చేపట్టడం పట్ల జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, పలువురు గ్రామస్తులు హర్షం ప్రకటించారు. ఎసిపిగా భాద్యతలు చేపట్టడం పట్ల ఆయనను అభినందించారు.

## రోడ్డు రోలర్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించండి

**... యుగతులసి అభ్యర్థి కొలిశెట్టి శివకుమార్**

*చండూరు,26నవంబర్,ప్రభాతవార్త:*



మునుగోడు నియోజవర్గ యుగతులసి అభ్యర్థి కొలిశెట్టి శివకుమార్ రోడ్డు రోలర్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలంటూ ఆదివారం చండూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల దేవతా స్వరూపమైన గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని ఏకైక డిమాండ్‌లో ఎన్నికల సమరంలో దిగుతున్న గోమాతకు అండగా నిలుద్దాం, గోవుకు ఘన విజయాన్ని అందిద్దాం అన్నారు. సీరియన్ నెంబర్ 10పై ఓటువేయాలని కోరారు.

## 28న మందకృష్ణ మాదిగ పర్యటన

**...సభాస్థలి పరిశీలించిన నాయకులు**

*చండూరు,26నవంబర్,ప్రభాతవార్త:*

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండల బంగారిగడ్డ గ్రామంలో మాదిగల సమరభేరి నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ విచ్చేయనున్నట్లు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం స్థానిక ఎమ్మార్పిఎస్ , బిజెపి నాయకులతో కలిసి సభాస్థలిని పరిశీలించారు.



## ఓటేశాకా ఏడు సెకన్లే.. ఆ తర్వాత కనిపించదు !

*చిట్యాల రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త:*




ఇంతకు ముందు వరకు పాత పద్ధతిలోనైతే బ్యాలెట్ పేపరులో మనం ఎవరికి ఓటు వేశామో చక్కగా ముద్ర కనిపించేది. ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్)లు వచ్చాక బటన్ నొక్కగానే బీప్ మని శబ్దం వచ్చి ఓటు నమోదవుతుంది. ఎవరికి వేశామో చూసుకుందామంటే అదే యంత్రం మీద మళ్ళీ కనిపించదు. వెంటనే పక్కనే ఉండే వీవీప్యాట్ (ఓటర్ వెరిఫియబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్) మెషిన్ మీద చిన్న స్క్రీన్‌లో చూసి మనం వేసిన గుర్తుకే ఓటు పడిందో లేదో నిర్ధారించుకోవచ్చు. కానీ అది చూసుకునేందుకు అవకాశమున్నా... నిర్థిష్ట సమయం ఉంటుంది. ఏడు సెకన్ల వరకు మాత్రమే వీవీ ప్యాట్‌లో అది కనిపిస్తుంది. వీవీ ప్యాట్ స్క్రీన్‌పై కనిపించిన వివరాలే..ఆ వెంటనే వీవీ ప్యాట్ నుంచి చిన్న కాగితంపై ప్రింట్ అయి, అదే యంత్రంలో అడుగుభాగాన ఉన్న ఖాళీ దానికదే బాక్సులో పడిపోతుంది. అనుమానం ఉన్నా మనకిష్టమున్న గుర్తుకు ఓటు పడిందా లేదా చూడాలన్నా ఏడు సెకన్లలోపే చూసుకోవాలి తర్వాత ఆదృశ్యమవుతుంది.

## ఈవీఎంలు వచ్చాక... చెల్లని ఓట్లు లేవు ఇక !

*చిట్యాల రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త:*




ఓటింగ్ విధానంలో ఈవీఎంలు ప్రవేశపెట్టినప్పటి నుండి చెల్లని ఓట్లు లేకుండా పోయాయి. అభ్యర్థి గుర్తు పక్కనున్న బటన్‌పై ఓటరు నొక్కాలి. అభ్యర్థులు నచ్చకపోతే ఈవీఎం చివరలో నున్న నోటాపై నొక్కే అవకాశం కూడా ఉంది. గతంలో బ్యాలెట్ పేపర్లపై స్వస్తిక్ ముద్రణ ఉండేది. ఓటు వేసే సమయంలో అభ్యర్థి గుర్తుపై ముద్ర సరిగ్గా పడకపోవడం, ముద్ర ఇద్దరు అభ్యర్థుల గుర్తులపై పడటం, బ్యాలెట్‌పై ముద్ర అచ్చు మరోచోట పడటం, ముద్ర వేయకుండానే పెట్టెలో బ్యాలెట్ పేపర్ వేయడం వంటి సంఘటనలు చోటు చేసుకునేవి ఇలా జరిగిన వాటిని చెల్లని ఓట్లు కింద జమ చేసేవారు. కానీ ఈవీఎంలు వచ్చిన తర్వాత చెల్లని ఓట్లు అనే పరిస్థితే లేకుండా పోయింది.

## మృతురాలు గోల్కొండ ముత్తమ్మకు సిపిఐ ఆధ్వర్యంలో ఘన నివాళి

*మర్రిగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త*



మండలంలోని శివన్నగూడెం గ్రామానికి చెందిన గోల్కొండ రాధమ్మ మాతృమూర్తి గోల్కొండ ముత్తమ్మ(90) మృతి చెందడంతో ఆదివారం మండల సిపిఐ కార్యవర్గ సభ్యులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. గోల్కొండ రాధమ్మ గత సంవత్సరం క్రితం 50 రోజుల పాటు తన భూమిని కాజేసిన భూబకాసుల నుండి తనకు న్యాయం చేయాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించగా ఆమెకు మద్దతుగా సిపిఐ అండగా నిలవడంతో రాధమ్మకు ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణదారుల నుండి భూవిముక్తి కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఏదుళ్ల భిక్షంరెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆకుల రఘుమయ్య, బూడిద సురేష్, ఎరుకల యాదయ్య, ఐతగోని వెంకటయ్య, నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండుసార్లు కాలినడకన శబరి యాత్ర పూర్తి చేసిన అయ్యప్ప భక్తుడు

*నడిగూడెం, నవంబర్ 26 ప్రభాతవార్త*



మండల పరిధిలోని తెల్లబెల్లి గ్రామానికి చెందిన చుక్క రామారావు రెండు సార్లు అయ్యప్ప మాలధరించి అయ్యప్ప స్వామి కొలువు దీరిన శబరిమలై యాత్రను కాలినడకన దిగ్విజయంగా పూర్తి చేశాడు. ఈ సందర్భంగా గ్రామంలోని అయ్యప్ప మాలధారులు ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం రామారావు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి సహకారంతోనే ఈ పాదయాత్ర పూర్తి చేశానని, భక్తిశ్రద్ధలతో స్వామి స్మరణలతో కాలినడకన యాత్ర సాగిందని తెలిపారు. గ్రామం నుండి కాలినడకన వెళ్లడం సంతోషంగా ఉందని అయ్యప్పస్వామి కరుణా కటాక్షాలతో మూడవసారి కూడా పాదయాత్ర చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అయ్యప్ప భక్తులు, గురుస్వాములు బడేటి శ్రీనివాస్, కోటయ్య, మహేష్, ముత్తయ్య, వీరబాబు, మల్లయ్య, కన్నెస్వాములు పాల్గొన్నారు.


**Format C-1**

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases
(As per the judgement dated 11th April 2018, of Hon'ble J.F.C.M Court of Miryalaguda, Nalgonda District. FIR No. 74/2018 (Public Interest Foundation & Ors.Vs. Union of Indar & Anr.)

Name and address of candidate : GOPI VASUKULA, S/O. SOMULU, YADGARPALLY, MIRYALAGUDA, NALGONDA DISTRICT, TELANGANA - 508 207.
Name of political party : MARXIST COMMUNIST PARTY OF INDIA UNITED
Name of Election : TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY-2023
Name of the Constituency : Miryalaguda - 88

I, GOPI VASUKULA a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents :

A) PENDING CRIMINAL CASES

| Sl. No. | Name of the Court | Case No. and | Status of Case(s) | Section of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Miryalaguda Court | 303/2018 | Pending | U/SEC.324 r/w.34 IPC Miryalaguda. |

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

| Sl. No. | Name of the Court & punishment impose | Description of offence(s) & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| Nill | Nill | Nill | Nill |

S/d
GOPI VASUKULA

## జైవీర్‌రెడ్డికి విరాళం అందజేసిన విద్యార్థి

హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 26:



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా అదివారం హాలియా మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహిస్తుండగా మున్సిపాలిటీకి చెందిన చింతల నిహాన్‌రెడ్డి 3వ తరగతి తన కిడ్డి బ్యాంక్‌లోని 3వేల రూపాయలను జైవీర్‌రెడ్డికి విరాళంగా అందజేశారు.

## అయ్యప్ప స్వాములకు కొనసాగుతున్న నిత్య అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన ఆదివారం సైతం కొనసాగింది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, ఆలయ మాజీ అధ్యక్షులు బొబి ్ళ్ళ మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, అలుగుబెల్లి అనిల్‌కుమార్, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్‌గౌడ్, తిరందాసు జగన్నాథం, బొడ్డుపల్లి యాదగిరి తదితరులున్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలి

చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త




ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో తూప్రాన్‌పేట, మల్కాపురం, కైతాపురం, ధర్మోజిగూడెం, యనగంటితండా, పీపల్‌పహాడ్, అల్లాపురం, డి.నాగారం, కొయ్యలగూడెం గ్రామాల్లో ఆదివారం ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం

చండూరు,26నవంబర్,ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో మునుగోడు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి గెలుపు కోరుతూ బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కమలంపువ్వు గుర్తుకు ఓటు వేసి ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడ ఆంజనేయులుగౌడ్, 207బూత్‌కమిటి సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జనరల్ అబ్సర్వర్ బాలసుబ్రమాణ్యం

చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల జనరల్ అబ్సర్వర్ కె.బాలసుబ్రమాణ్యం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. మండలంలోని సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలు కలిగిన పంతంగి, ఎస్.లింగోటం, నేలపట్ల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రలాను సందర్శించారు. అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. అదే విధంగా తూప్రాన్‌పేట గ్రామంలో పిడబ్ల్యూడి, సీనియర్ సిటిజన్(80+) ఓటర్స్ హోం ఓటింగ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీలా ్దర్ ఎస్.హరిక్రిష్ణ, సిఐ దేవేందర్, ఎస్ఐ యాదగిరి, ఆర్ఐలు బాణాల రాంరెడ్డి, కొప్పుల సుధాకర్‌రావు తదితరులున్నారు.

## 108 తణఖీ చేసిన జిల్లా అధికారి

బీబీనగర్, నవంబర్ 26 ప్రభాతవార్త



బీబీనగర్ అంబులెన్స్‌ను యాదాద్రి జిల్లా ఇఎంఇ శివరాం ఆదివారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. 108 వాహణంలోని రికార్డులను పరిశీలించారు. ప్రతి ఒక్కరు ఎమర్జెన్సీ సమయంలో 108 అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇఎంఇ అధికారి శివరాం, ఎఎంటి రవికుమార్, యాదగిరి, పైలెట్ సాగర్, నాగరాజు తదితరులున్నారు.

## అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మహాదానం

కట్టంగూర్, నవంబర్ 25, ప్రభాతవార్త



అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మహాగొప్పదని శ్రీసాయిమణికంఠ దేవాలయ పూజారి డాక్టర్ కొటారు సత్యనారాయణశర్మ,ఆలయ గురుస్వామి వంగూరి లక్ష్మయ్యస్వామి(పూలగురుస్వామి)లు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని శ్రీసాయిమణికంఠ ఆలయంలో విశ్రాంత ఉపాధ్యాయులు,సామాజిక సేవాతత్పరులు యర్కల పద్మావతి సత్తయ్య దంపతులు, వారి పెద్దకుమారుడు యర్కల విజయ్‌కుమార్‌గౌడ్-పూజితల పెళ్లి రోజు సందర్భంగా ఆలయంలోని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.ఈసందర్భంగా ఆలయ వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ భక్తిని కలిగివుండాలని, దైవభక్తితోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో అయ్యప్పభక్తులు కొంపెల్లి నర్సింహగౌడ్ గురుస్వామి,ఐతగోని నర్సింహస్వామి, పెద్దఎత్తున అయ్యప్ప,శివస్వాములు, కట్టంగూర్ కిరాణ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లు వీరేశంగౌడ్ రేణుక దంపతులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో జ్వాలా తోరణం

నడిగూడెం, నవంబర్ 26 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెం శ్రీ కోదండరామస్వామి ఆలయం, షిర్డిసాయిబాబా మందిరం, సిరిపురం, రత్నవరం, వేణుగోపాలపురం శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని జ్వాలా తోరణ కార్యక్రమాలను ఆదివారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు జా ్వలాతోరణంలో పాల్గొని కన్నుల విందుగా తిలకించారు. దీపాలను వెలిగించారు. కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి అత్యంత ప్రాధాన్యతను సంతరించుకోవడంతో జ్వాలా తోరణ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. జ్వాలా తోరణం కింది నుండి భక్తులు తిరిగారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మలు జ్వాలా తోరణ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా చేపట్టిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎంతో మంది భక్తులు ముందుకు వచ్చి స్వామి వారికి నూనెను సమర్పించారు. అభిషేకాల్లో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## మండలంలో బిఆర్‌ఎస్ ప్రచారం

నడిగూడెం, నవంబర్ 26 ప్రభాతవార్త



కోదాడ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఆదివారం మండలంలోని చాకిరాల, నారాయణపురం, వేణుగోపాలపురం, కరివిరాల, కాగితరామచంద్రాపురం, నడిగూడెం గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్బంగా ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు జరగాలంటే బిఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. పదేళ్ల కాలంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేసిందన్నారు. మహిళలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వీరస్వామి, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ తహసీల్దార్‌గా శ్రీనివాసులు భాద్యతల స్వీకరణ

మర్రిగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త



మర్రిగూడ మండల తహసీలా ్దర్‌గా బక్క శ్రీనివాసులు ఆదివారం ఉద్యోగ భాద్యతలను స్వీకరించారు. ఈయన మహబూబ్‌నగర్ జిల్లా నుండి జడ్చర్ల మండలం నుండి బదిలీపై మర్రిగూడకు వచ్చారు. గత మూడు నెలల క్రితం ఇక్కడ పనిచేసిన మహేందర్‌రెడ్డి అవినీతి ఆరోపణలు ఎదుర్కొని సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. గత మూడు నెలలుగా తహసీల్దార్ పోస్టు ఖాళీగా ఉండడంతో శ్రీనివాసులును అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారులు ఆలస్యంగానైనా ఇక్కడికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ప్రశాంతంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని సహకరించాలని కోరారు.

# కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే సింగరేణికి చీకటి రోజులు వస్తాయి

**- టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మితే సింగరేణి సంస్థకు చీకటి రోజులు వస్తాయని టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య అన్నారు. ఆదివారం యైటింక్లయిన్ కాలనీలోని టిబిజికెఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల మీద ఉన్న మమకారంతో కార్మికుల పక్షపాతిగా ఉన్న ముఖ్యమంత్రి కెసిఆర్ సింగరేణి కార్మికులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. కోల్ ఇండియా సంస్థ కార్మికులకు లేని సౌకర్యాలు అనేకం సింగరేణి కార్మికులు పొందుతున్నారని ఆయన తెలిపారు. సింగరేణికార్మికులకు ఏ సంస్థలో లేని విధంగా లాభాల వాటాను కూడా అధికంగా పెంచారని తెలిపారు. 1999 నుంచి లాభాలు గడిస్తున్న సింగరేణి సంస్థ కేవలం 10శాతం మాత్రమే నికర లాభాల నుంచి కేటాయించే సంప్రదాయం కాంగ్రెస్ పాలన 2014 వరకు ఆరు శాతం పెంచి 16శాతంకు పరిమితం చేసిందని తెలిపారు. తెలంగాణ వచ్చాక సిఎం కెసిఆర్ నాయకత్వంలో 32శాతం పెంచారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ హయాంలోని విఆర్ఎస్ గోల్డెన్ షేక్ హ్యాండ్ ద్వారా అనేక మంది కార్మికులను తీసివేయడం, అనేక ప్రభుత్వ రంగ సంస్థలు మూత పడటం జరిగిందని అన్నారు. లక్షల మంది కార్మికులు రోడ్డున పడ్డారని అన్నారు. కార్మికులకు అదనపు డిమాండ్లను అనేకం ఇచ్చారని, ఆగిపోయిన వారసత్వ ఉద్యోగాలను తిరిగి ప్రారంభించారని, మెడికల్ ఇన్‌వాలిడేషన్ చేస్తూ దాదాపు 15వేల మంది కార్మికులకు నూతనంగా ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి అయితే హ్యాట్రిక్ సాధించిన ఘనత సింగరేణి కార్మికులకే దక్కుతుందని, దీని కోసం కార్మికులతా కృత నిశ్చయంత పని చేయాలని, స్థానిక రామగుండం నుంచి కోరుకంటి చందర్‌ను రెండవ సారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్జీ 2 టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేంలో నాయకులు మాదాసి రామ్మూర్తి, చెరుకు ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున్ రావు, కొంగర రవీందర్, హమీద్, సంపత్ రెడ్డి, బేతి చంద్రయ్య, ముసుకుల అనిల్ రెడ్డి, ఆకుల రాజిరెడ్డి, బుద్దార్తి బాపు తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి హెచ్‌ఎంఎస్ మద్ధతు

- తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి సహకారం
- పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ సమక్షంలో రియాజ్ అహ్మద్ ప్రకటన
- పాల్గొన్న పరిశీలకులు మోహన్ జ్యోషి, సీనియర్ నాయకులు జీకే

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ గెలుపు కోసం హిందూ మజ్దూర్ సభ (హెచ్‌ఎంఎస్) సంపూర్ణ మద్ధతు ఇస్తున్నట్లు హెచ్‌ఎంఎస్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు రియాజ్ అహ్మద్ ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం నాడు గోదావరి ఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని హెచ్ ఎం ఎస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం కావాలనే ఆకాంక్షతో ఆనాడు రాష్ట్రంలోని మూడు కోట్ల మంది ప్రజలు సాధించుకున్న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ స్వార్థానికి ఉపయోగించుకొని ప్రజా సమస్యలను పక్కకు పెట్టేశారని రియాజ్ అహ్మద్ అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష తీరాలంటే కెసిఆర్ ప్రభుత్వాన్ని కూలదోయాలని, అందుకోసం హెచ్‌ఎంఎస్ కాంగ్రెస్ పార్టీకి మద్ధతు ఇస్తుందని ఆయన ప్రకటించారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌ఛార్జి మోహన్ జ్యోషి మాట్లాడుతూ దేశంలో బిజెపి, బిఆర్ఎస్ చీకటి ఒప్పందాన్ని కొనసాగిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంకు బిఆర్ఎస్ ఒక ఏజెంట్‌గామారి అనేక అవినీతికి పాల్పడుతుందని అన్నారు. కెసిఆర్ తన కుటుంబ సభ్యులు చేస్తున్న అవినీతికి బిజెపి మద్ధతు ఇస్తుందని, కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్‌ను కూలదోయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ హయాంలో చేసిన అనేక సంక్షేమ పథకాలను ఆయన గుర్తు చేశారు. రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ కార్మిక సంఘాల మద్ధతుతో ఈ సారిరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నట్లు రామగుండంలో ఏ పార్టీ గెలిస్తే రాష్ట్రంలో కూడా అదే పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారని, ప్రస్తుతం కూడా అదే విధంగా కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని ఆయన అన్నారు. ఈవిలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, నాయకులు బొమ్మక రాజేష్, పెంచాల తిరుపతి, హెచ్‌ఎంఎస్ నాయకులు జక్కుల నారాయణ, ఖయిం తదితరులున్నారు.

# దాసరికి మద్ధతు తెలిపిన మసీద్‌ల ఇమామ్‌లు, మౌజాన్‌లు, ముస్లిం యువకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లి మండలంలోని పలు మసీద్‌ల ఇమామ్‌లు, మౌజాన్‌లు, ముస్లిం యువకులు మద్ధతు తెలిపారు. సీనియర్ బిఆర్ఎస్ నాయకులు తబ్రేజ్, రఫీఖాన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో వారు చేరారు. ఈ సందర్భంగా వారికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తనయుడు దాసరి ప్రశాంత్ రెడ్డి ఆదివారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీద్ ఇమామ్‌లను, మౌజాన్‌లను గుర్తించి గౌరవ వేతనం (తోఫా) ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వం అని, మళ్లీ మూడోసారి రాష్ట్రంలో కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడాలని, పెద్దపల్లి నియోజక వర్గంలో భారీ మెజారిటీతో మళ్లీ దాసరి మనోహర్ రెడ్డి గెలవాలని ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో కో ఆప్షన్‌లు ఫయిమ్, మునీర్,



అతీఖ్, జాఫర్, హుస్సేన్, షాహిద్, అమ్రాన్ తదితరులున్నారు.

# కార్పొరేషన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పవన్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా దాముక పవన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం పార్టీ పట్టణ అధ్యక్షుడు బొంతల రాజేష్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా ఆయన నియామకపు ఉత్తర్వులను అందుకున్నారు. నియమకానికి సహకరించిన దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, సీనియర్ నాయకుడు కాల్వ లింగస్వామికి, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామికి, వర్కింగ్ ప్రెసిడెంట్ పాతపల్లి రవి, తిప్పారపు శ్రీనివాస్, 41వ డివి



జన్ అధ్యక్షు డు ఫజ ల్, యూత్ కాం గ్రెస్ టౌన్ ప్రె సిడెంట్ శివ, యూత్ నాయ కుడు జంజరల అజ య్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త ః



రాష్ట్ర స్థాయి కబడ్డి పోటిలో క్రీడకారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కబడ్డి అసోసియోషన్ సెక్రెటరి తిరుపతి అన్నారు. అదివారం సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జిల్లా కబడ్డి అసోసియోషన్ అధ్వర్యంలో క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ కబడ్డి ఎంపిక పోటిలో 200 మంది క్రీడాకారులను పాల్గొన్నారు. ప్రతిభ కల్గిన క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 4 నుండి 6వరకు నిజమాబాద్ జిల్లా మెండోరా మండలం బసపూర్ గ్రామంలో కబడ్డి 70వ సీనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డి పోటిలలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బోడ్డు రాములు, జిల్లా అర్గనైజింగ్ సెక్రటరి ముసుకు మల్లారెడ్డి, రవీందర్,సంతోష్, మదన్, ప్రతాప్, అనుష, నాగరాణి, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంలో ఓటు హక్కు కీలకమైంది

చందుర్తి, ప్రభాతవార్త.

రాజ్యాంగంలో ఓటు హక్కు కీలకమైందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి సంపతి రమేష్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ అధికారికంగా ఆమోదించిందని, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అధ్యక్షత వహించిన రాజ్యాంగ ముసాయిదా కమిటీ చేసిన నిర్విరామ కృషి వల్ల గొప్ప రాజ్యాంగం రాసుకోగలిగామని అన్నారు. భారత రాజ్యాంగం మనందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావాన్ని ఇచ్చిందని, రాజ్యాంగంలో ప్రతి పౌరునికి ఇచ్చిన ఓటు హక్కు చాలా విలువైందని అన్నారు. దీన్ని ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా వేసినప్పుడే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందని అన్నారు. తద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించబడి, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.



భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 73 వసంతాలైనప్పటికీ భారత దేశం ఇంకా అనేక సామాజిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నదని అన్నారు. ప్రభుత్వ విధానాలతో ఇప్పటికీ కుల తత్వం, మతత్వం వంటి సంకుచిత భావజాలు ప్రజల్లో వెంటాడుతున్నాయని, ప్రజలు మూఢ నమ్మకాలతో మునిగిపోతున్నారని, ప్రజల్ని హేతుబద్ధమైన ఆలోచన, ప్రశ్నించే తత్వంతో నడిపించడానికి రాజ్యాంగం పట్ల ప్రభుత్వం విస్తృత ప్రాచుర్యాన్ని కల్పించాలని అన్నారు.

# పట్టణంలో బిఆర్ఎస్ వినూత్న ప్రచారం

**-పాల్గొన్న జూనియర్ కేసీఆర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎన్నికల ప్రచారంలో భాగంగా గోదావరి ఖనిలో వినూత్నమైన రీతిలో ప్రచారం జరుగుతుంది. ఆదివారం నాడు గోదావరిఖని పట్టణంలో కెసిఆర్ వేషాధారణలో ఒక ఓటరు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. చాలా ఆసక్తిగా ప్రజలు ఈ జూనియర్ కెసిఆర్‌ను చూసి ఆనంద పడ్డారు. ఎన్నడూ లేని విధంగా కెసిఆర్ వేషాధారణతో ఒక ప్రచార రథం ఎక్కి కెసిఆర్‌ను అనుకరిస్తూ చేసిన ప్రచారం ప్రజలను ఆకర్షించింది.

# భారీ మెజార్టీతో భాస్కర్‌రావును గెలిపించి..గులాభీ జెండా ఎగురవేయాలి

మిర్యాలగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త



మీ అందరి బాగు కోసం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి నిరంతరం పరితపించే పెద్దాయన బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించి మిర్యాలగూడలో గులాభి జెండా ఎగురవేయాలని 1వ వార్డు ఇంచార్జి పూనాటి లక్ష్మినారాయణ అన్నారు. పట్టణంలో 1వ వార్డు చైతన్యనగర్, చౌదరికాలనీ తదితర కాలనీల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ మిర్యాలగూడ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ గెలవగానే బిసి, ఎస్సిల అసైన్డ్ భూములకు సంపూర్ణ యాజమాన్య హక్కు కల్పిస్తామని, దీంతో వారి భూములను అమ్ముకోవచ్చునని, బ్యాంకుల ద్వారా రుణం పొందవచ్చునన్నారు. 24గంటల కరెంట్ బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలా 3గంటల కరెంట్ ఇస్తే సరిపోతుందన్న కాంగ్రెస్ ప్రభుత్వం కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించి హ్యాట్రిక్ విజయం సాధించాలని కోరారు. అయన వెంట నగేష్, నాగయ్య, శివ,కృష్ణ, లక్ష్మి, చంద్రకళ, రామబాయమ్మ, రవిలున్నారు.

# సిద్ధార్థ సమక్షంలో..బిఆర్ఎస్‌లో 50 కుటుంబాలు చేరిక

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని 7వ వార్డు, 21వ వార్డు బాపూజీనగర్‌కు చెందిన 50 కుటుంబాలు మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు) అధ్వర్యంలో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో అదివారం బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు మేలు చేసిందని, దీంతో పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల అకర్షితులై బిఆర్ఎస్‌లో చేరడం సంతోషకరమన్నారు. ప్రజల బాగోగులు చూసుకునేది సిఎం కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో..దొంతరబోయిన శ్రీనివాస్, విజయ్, సైదులు, రవి, సుధాకర్, ఇక్బాల్, షబ్బీర్, బైరెడ్డి అశోక్, మున్నా, సాంబశివరావు, మీసాల దేవేందర్, ఎస్‌కె లతీఫ్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సందేశి అంజన్‌రాజు, యూత్ ప్రెసిడెంట్ దినేష్, వార్డు అద్యక్షులు అవుల చినమల్లయ్య, నాయకులు జగదీష్, రాంబాబు, అవుల బాలుయాదవ్ తదతరులు పాల్గొన్నారు.

# హాయ్.. చిల్డ్రన్.. హౌఆర్‌యూ..

మంత్రి జగదీష్‌రెడ్డి

**సూర్యాపేట, నవంబర్ 26, ప్రభాతవార్త:** మినిస్టర్ అంటే అసలైన అర్థం సర్వేంట్ అని ఎక్కడో ఏమో గానీ సూర్యాపేటలో మాత్రం మంత్రి జగదీష్‌రెడ్డి అంటే ఆబాలగోపాలానికి ఎంతో ఇష్టం పెద్దలే కాదు పిల్లలకు కూడా ఆయనపై ఉన్న అభిమానం వెలకట్టలేనిది, ఆదివారం సూర్యాపేటలో ఎన్నికల ప్రచారం సందర్భంగా మంత్రి కారులో రావడం చూసి ఉత్సాహంగా దగ్గరికి వెళ్లారు. పిల్లలను చూడగాని వాహనం ఆపమని చెప్పి హాయ్ చిల్డ్రన్ హౌఆర్‌యు బాగా చదువుకుంటున్నారా అంటూ ఆప్యాయంగా పలకరించారు. దీంతో చిన్నారులు మంత్రితో షేక్ హ్యాండ్ తీసుకునేందుకు పోటీ పడ్డారు.

# వ్యవసాయరంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించాం

-భాస్కర్‌రావుకు మహిళలు హారతులతో స్వాగతం..పూల వర్షం..
-బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త

వ్యవసాయరంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించి, రాష్ట్రంలోనే వరి ధాన్యం పండించడంలో మిర్యాలగూడ ప్రాంతం నెంబర్-1గా నిలిచిందని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. అదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ మండలంలోని హట్యాతండా, చింతపల్లి, కేశ్వతండ, ఎఫ్‌సిఐతండా, వాల్యతండా, బోట్యా నాయక్, బాలుతండా, మహేశ్వరపురం, వెంకటాద్రి పాలెం, దుర్గానగర్, కేశవానగర్ తదితర ప్రాంతాల్లో బిఆర్ఎస్ ప్రగతియాత్ర జరిగింది. అయా ప్రాంతాల్లోని పలు దేవాలయాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా కదలివచ్చి స్వాగతించారు. గిరిజన మహిళలు



సంప్రదాయ నృత్యాలు చేసి ఉత్సాహపరిచారు. పలువురు మహిళలు బొట్టుపెట్టి మంగళ హారతులతో దీవించారు. అభిమానులు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి శాలువాలతో అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మారుమూల పల్లెలు, గిరిగిన తండాలు కళకళలాడుతున్నాయన్నారు. గిరిజన లంబాడా తండాలను గ్రామ పంచాయతీలుగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. ఇదే సంక్షేమాభివృద్ధి కొనసాగడానికి మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కారుగుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధుసమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబు నాయక్, సీనియర్ నాయకులు రంగారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులు యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, గడగోజు ఏడుకొండలు, పిసికె ప్రసాద్, సర్పంచులు ధీరావత్ లచ్చీరాం, భాణావత్ లలితాసక్రునాయక్, మద్దెల శ్రీలత, బారెడ్డి అశోక్‌రెడ్డి, ఎంపిటిసిలు అకుమర్తి గణేష్, ధీరావత్ లక్ష్మితులసీరాంనాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు సుంకరబోయిన అజయ్‌యాదవ్, మాజీ సర్పంచ్ బిక్షం, ఉపసర్పంచ్ చంద్రకళ, నాయకులు చల్లారెడ్డి, రమణనాయక్, పల్లపు వెంకట్రాములు, మంచ్యానాయక్, విక్టర్, గాంధీనాయక్, వెంకటరాములు, బచ్చలకూరి శ్రీను, అంజి, శంకర్, పార్వతి, అలివేల, మట్టమ్మ, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలి

మిర్యాలగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త

బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, సామాజికవేత్త,డాక్టర్ జాడి రాజులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రాజ్యాంగ పీఠికప్రతులపై ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగంలో కల్పించబడిన హక్కులను అందరికి సమానంగా పంపిణి జరిగేలా పాలకులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్రాలు, సమానత్వం అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాద్గుల శ్రీనివాస్, జ్వాల వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి రవి, జోసెఫ్, మురళియాదవ్, తిరుపతినాయక్, రావిరాల అంజయ్య, సుదర్శన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ రూరల్:** మిర్యాలగూడ పట్టణంలోని వై.జంక్షన్ వద్ద భారత రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినట్లు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధికారప్రతినిధి మొండికత్తి లింగన్న తెలిపారు. అయన వెంట జిల్లా అధ్యక్షులు, యువనేత జిల్లా నరేందర్, పెద్దమాం వీరస్వామి, మంద శ్రీను, సైదులు, ప్రభాకర్, పున్నయ్య, చంద్రయ్య, అనంద్‌లున్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కొనసాగడానికి మరోసారి పట్టంకండి: వేణుగోపాల్‌రావు

రెడ్డికాలనీ(మిర్యాలగూడ), నవంబర్ 26 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యపడుతుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల వేణుగోపాల్‌రావు అన్నారు. అదివారం పట్టణంలోని 20వ వార్డు రెడ్డికాలనీలో బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని వార్డు ఇంచార్జి అశోక్, రేపాల అనంతరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వేణగోపాల్‌రావు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి కొనసాగడానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుకు మరోసారి పట్టంకట్టాలని, సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పేదల జీవితాల్లో వెలుగులు రావాలంటే మరొకసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. మీ అమూల్యమైన ఓటును నల్లమోతు భాస్కర్‌రావుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్, సుమతి, కార్తీక్ తదితరులున్నారు.



# భాస్కర్‌రావును గెలిపించాలని సతీమణి ముమ్మరంగా ప్రచారం

మిర్యాలగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త



మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలపించాలని అయన సతీమణి నల్లమోతు జయ ఎన్నికల ప్రచారం చేశారు. అదివారం పట్టణంలోని బంగారుగడ్డ 31వ వార్డు తదితర ప్రాంతాల్లో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జరిగింది. అయా ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి చాంద్‌పాషా, మహమ్మద్ హబీబ్, కూనల గోపాలకృష్ణ, మౌజంఅలీ, షేక్ జానీ, ఖలీల్, రఫీ, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అంటేనే స్కీంలు

*సూర్యాపేట నవంబర్ 26 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ అంటే స్కాంలుకాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ ఖతమే.దామోదర్ రెడ్డి పాలనలో మూడు కొట్లాటలు ఆరుకేసులు60 ఏళ్ల లో జరుగని అభివృద్ధిని పదేళ్లలోనే చేశామూసీ మురికి నీరు, కరెంటు కోతలు ఆకలి దారిద్ర్యాలను లను పార ద్రోలింది. కారు గుర్తేఆఖరి సారి అంటూ కొంగ జపం చేస్తున్న వారికి ఓటేస్తే నాశనమే.మనం వేసే ఓటు మనకి ఏం తెస్తదో ఆలోచించి వేయాలి వారి పాలనలో బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమా?అరగంటసేపు మాట్లాడలేని నిలబడలేని నాయకులతో అయ్యేదేం లేదుసొంతలాభం చూసుకున్న కాంగ్రెస్ నాయకులు ప్రజలకు మేలు చేయలేదు. బీఆర్ ఎస్‌తోనే పేదలకు భరోసా డ్రైపోర్ట్ , ఇండస్ట్రియల్ పార్కుతో 20వేల మంది యువతీ యువకులకు ఉపాధీమీ బిడ్డగా మరోసారి ఆశీర్వదించండి. సూర్యాపేట బీఆర్ఎస్ అంటే స్కీంలు.కాంగ్రెస్ అంటే స్కాంలు అని మంత్రి,బిఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తమ గ్రామంలోకి వచ్చిన అభివృద్ధి ప్రదాత ను పూలవర్షంలో ముంచెత్తారు.ఈ సందర్భంగా వచ్చిన వేలాదిమంది ప్రజలతో మాట్లాడిన మంత్రి కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ ఖతమే అన్నారు.దామోదర్ రెడ్డి పాలనలో మూడు కొట్లాటలు ఆరుకేసులు తప్పా. గ్రామాలు, పట్టణం లో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు.ఆఖరి సారి అంటూ కొంగ జపం చేస్తున్న వారికి ఓటేస్తే భవిష్యత్తు నాశనమే అన్నారు. జగదీష్ రెడ్డి ఏమీ చెయలేదు అంటున్న



దామోదర్ రెడ్డి వారి పాలనలో మా బిఆర్ఎస్ పాలనలో సూర్యాపేట జరిగిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. అరగంట సేపు మాట్లాడలేని ,నిలబడలేని నాయకులతో అయ్యేదేం లేదన్నారు.మనం వేసే ఓటు మనకి ఏం తెస్తదో ఆలోచించి వేయాలి అని పేర్కొన్నారు.పదవులు,సొంతలాభం చూసుకునే కాంగ్రెస్ నాయకులు ప్రజలకు మేలు చేయలేరని అన్నారు. సూర్యాపేట లో 60 ఏళ్ల లో జరుగని అభివృద్ధి ని పదేళ్ళ కాలం లోనే మీ కళ్ళ ముందు సాక్షాత్కారించానని అన్నారు.సూర్యాపేట ప్రజలను దశాబ్దాలు గా వేధించిన మూసీ మురికి నీరు, కరెంటు కోతలు, ఆకలి దారిద్ర్యాలను లను పారద్రోలింది కారు గుర్తే అన్నారు. కరువు కాటకాలతో బీడు భూములు గా మారిన నియోజకవర్గ భూములకు గోదావరి జలాలను తీసుకువస్తానని చెప్పి, జాలు పట్టేలా నీళ్ల తెచ్చామని అన్నారు.రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రజల జీవన విధానంలో మార్పు వచ్చిందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తు న నిధులు మంజూరు చేయడంతో ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత రైతులకు కరెంటు కష్టాలు లేవని, వ్యవసాయానికి 24 గంటల పాటు ఫ్రీ కరెంట్ ఇస్తున్న ఘనత కేసీఆర్ దేనని కొనియాడారు.మూడవ సారి అధికారం లోకి రాగానే,ప్రతి గ్రామం లో అర్హులందరికీ పెన్షన్లు అందిస్తామని, ప్రజలు కోరిన సమస్యలను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పరిశరిస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది నుంచి ఆసరా పింఛన్‌ను పెంచు కుందామని, విడతలవారీగా రూ.5016 చేస్తామన్నారు. ఇంటింటికీ కేసీఆర్ బీమా కింద పేదలందరికీ రూ.5లక్షల కేసీఆర్ బీమా అందజేస్తామన్నారు. ఇంకా రేషన దుకాణాల ద్వారా సన్న బియ్యం అందజేస్తామన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం పేద మహిళలకు నెలకు రూ.3వేల జీవన భృతి అందిస్తామని, రూ.400కే గ్యాస్ సిలిండర్, మహిళా సమైక్య సంఘాలకు సొంత భవనాలను నిర్మిస్తామన్నారు. సూర్యాపేటలో మూడవసారి నన్ను ఆశీర్వదిస్తే 25 వేల వు మంది యువతీ యువకులకు ఉపాధి కల్పన లక్ష్యంగా , డ్రై పోర్ట్ ఇండస్ట్రియల్ పార్క్ తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఐటీ పరిశ్రమ ను కూడా 3000 ఉద్యోగులకు విస్తరిస్తానని అన్నారు. డ్రై పోర్ట్ నిర్మాణంతో సూర్యాపేట రూపురేఖలే మారిపోతాయని అన్నారు. మీ బిడ్డగా మరోసారి ఆశీర్వదించాలని మంత్రి కోరారు. మంత్రి ప్రచార కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ బిజెపిలకు చెందిన పలువురు నేతలు కార్యకర్తలు ఆయన సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా కండువాలు కప్పి సాధారణంగా స్వాగతం పలికారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

*ఆలేరు, నవంబర్ 26, ప్రభాతవార్త:*



టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి సాద్యమని బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు మండల అద్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం రోజున ఆలేరు మండల కేంద్రం పటేల్‌గూడెం, గుండ్ల గూడెం గ్రామాలలో ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అబ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నో గ్రామాల రహదారులు, సీసీ రోడ్లు ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. మరొకసారి ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యదిక మెజార్టితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటేల్ గూడెం గ్రామశాఖ అధ్యక్షులు వెంటిక మధు, గంపల విజయ్, విద్యార్థి విబాగం మండల అద్యక్షులు మామిడాల బానుచందర్, జహంగీర్, అయిలయ్య, రాజునాయక్, నాగార్జున, వెంకటేష్, ఈసక్, గణేష్, సురేస్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

*ఆలేరు, నవంబర్ 26, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమం అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ నేత్రుత్యం లోనే బీఆర్ఎస్ ప్రబుత్వంతోనే సాధ్యమని ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అబ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో స్తానిక కమలమ్మ జనార్దన్ ఫంక్షన్‌హాల్‌లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక చేనేత కార్మికులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, అదే మేరకు బడ్జెట్‌లో ప్రత్యేక నిదులు కేటాయించడం జరిగిందని అన్నారు. సుస్థిర పాలన కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టితో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది మురళి, మాజీ జెడ్‌పీటీసీ బొట్ల పరమేశ్వర్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, కౌన్సిలర్ బేతి రాములు, గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మాజీ ఎంపీటీసీ బింగి రవి, ఏఎంసీ డైరెక్టర్ పాశికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జేఏసి మద్దతు గాదరి కిషోర్‌కుమార్‌కే

*నాగారం 26 ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గ మాదిగ జేఏసి మద్దతు బిఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌కే అని తుంగతుర్తి నియోజకవర్గ మాదిగ జేఏసి అధ్యక్షులు పేరాల ప్రవీణ్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగాలన్న జరుగుతున్న సంక్షేమ పథకాలు ఏ ఆటంకం లేకుండా కావాలన్న మళ్లీ గాదరి కిషోర్‌కుమార్‌ను ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏర్పడిన తర్వాత జరిగినటువంటి అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు మనకు కండ్లకు కట్టినట్టు కనిపిస్తున్నాయని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో తిరుమలగిరి మండలం దళిత బంధు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 2500 కుటుంబాలకు ఉపాధిని అందించారని అన్నారు. ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మి,



రైతు బంధు, రైతు భీమా, ఆసరా పింఛన్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని అన్నారు.

## మృతురాలి కుటుంబానికి వంగూరి దామోదర్ ఆర్థికసాయం

*నాగారం 26 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన ఏడుపుజేర్ల యాదమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం టెక్నో డిడి ఐటి కంపెనీ చైర్మెన్ వంగూరి దామోదర్ మృతురాలి కుటుంబాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట రిటైర్డ్ టీచర్ పొన్నాల రామచంద్రయ్య, తిగుళ్ల నరసయ్య, బండి ఉప్పలయ్య, పేరాల భాష, కన్నెబోయిన లింగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

*ప్రభాతవార్త- సుబేదారి:*



హన్మకొండ జిల్లా సుబేదారి కలెక్టరేట్ కార్యా లయంలో భారత రాజ్యాంగ దినోత్స వాన్ని ఘన ంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లా డుతూ భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదిన ఆమోదం పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లోని ఉద్యో గస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ ప్రజమైన మేము సార్వభౌమా ధికారాన్ని సౌభ్రత్వాన్ని, సర్వబౌమ సామ్రాజ్యవాద, ప్రజాస్వామ్య లౌఖిక గణతంత్ర, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని బావ ప్రకటనను స్వేచ్ఛ సమానత్వాన్ని అందించే విధంగా మా యొక్క బాధ్యతను నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నామని ఉద్యోగులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్లా, డీఆర్వో గణేష్, పరకాల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగానం బంగ్లాలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

*నాగారం 26 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం కరుణాకర్, దోమల బాలమల్లు, గ్రామశాఖ అధ్యక్షులు కన్నెబోయిన మల్లేష్, దోమల వెంకన్న, శ్రావణ్, అంజయ్య, కుమార్, ప్రశాంత్, కాసీం, నరేష్ పాల్గొన్నారు.



### బరిలోకి బలగం

# ఎట్లా ఉంది? ఎం కావాలి?

- పోలింగ్ సమీపిస్తుండడంతో మారిన ప్రచార వ్యూహం
- చేరికలు తగ్గించి ఓటరును ప్రసన్నం చేసుకునేందుకే ప్రాధాన్యత
- ఓటరు జాబితా ఆధారంగా లెక్కలు తీస్తూ ముందుకు
- పోల్ మేనేజ్మెంట్ ఫోకస్ చేస్తున్న అభ్యర్థులు

**బీబీనగర్, నవంబర్ 26 ప్రభాతవార్త:** కమ్మీ మీ ఊళ్లో గాలి ఎటు వీస్తుంది? ఓటర్లు ఏమనుకుంటున్నారు? మనమీద ఎవ వ్వరైనా నారాజ్‌గా ఉన్నారా? ఉంటే చెప్పు . వాళ్లను మన వైపు తిప్పుకోవాలంటే ఏం చేయాలో చెప్పు. వారికి ఏం కావాలో తెలుసుకుని చెప్తే అన్నీ సెట్ చేద్దాం .. వాళ్ల కుల, యువజన సంఘం, లీడర్లను పట్కుటుని నా దగ్గరికి తీసుకురా.. వారితో సాయంత్రం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించు. దేనికీ తగ్గోద్దు. ఖచ్చితంగా మనం గెలవాలే. అని ప్రధాన పార్టీల నేతలు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తాయిలాళలతో ఎర వేస్తున్నారు. ఇప్పటికే నియమించిన బూత్ కమిటీలను యాక్టివ్ చేశారు. వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారు ఎందరు? తమ పార్టీ ఎవరు? తటస్థ ఓటర్లు ఎవరు? అనే వివరాలను సేకరిస్తున్నారు. అందులోంచి ఎంపిక చేసుకున్న వారికి పోలింగ్ ముందు రోజు నోటు చేరేలా పకడ్బందీ ప్రణాళిక రచిస్తున్నారు. ఇలా ప్రచారం చేస్తే బూత్ స్థాయి నాయకులకు ధావత్ కొంద కొంత నగదు ముట్టచెబుతున్నారు. ఆత్మీయ సమ్మేళనాలు, ఇంటింటి ప్రచారాలు, రోడ్‌షోలు భారీ బహిరంగ సభలతో నియొజవకర్గంలో ఎన్నికల ప్రచారం తారా స్థాయికి చేరింది. నిన్నా.. మొన్నటి దాకా చేరికలకు ప్రాధాన్యం ఇచ్చిన నేతలు ప్రచారానికి మూడు రోజుల గడువే ఉండడంతో పోలింగ్ కేంద్రాల వారీగా లెక్కలు తీస్తూ గంప గుత్తగా ఓట్లు రాబట్టేలా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పట్టు సాధించేందుకు ఆనుచరులతో కలిసి వ్యూహాలు అమలు చేస్తున్నారు. వివిధ వర్గాలతో ఆత్మీయ సమావేశాలను ఇప్పటి వరకే బూత్ స్థాయిలో నిర్వహించి మద్యం ఉరులై పారుతుంది. విఇవధ కుల, యువజన సంఘాలు, ఎమ్మార్పీలు, లారీ అసోసియేషన్లు, ఆటో డ్రైవర్లు, పెన్షనర్లు, కార్మికులు, ఇలా ప్రతి సంఘాన్ని ప్రసన్నం చేసుకునేలా కీలక నేతలకు బాధ్యతలు అప్పగించారు. ఆయా వర్గాలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోరుకున్న వారికి ప్రత్యేక పార్టీలు ఇస్తూ పోలింగ్ నాటికి అంతా చక్కబెట్టుకునేందుకు రంగం సిద్దం చేసుకుంటున్నారు.

**పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి:** సభలు, ర్యాలీలు, ప్రచారం ఎలా కొనసాగినా.. ప్రచార సమయం ముగిసిన తర్వాత పోల్ మేనేజ్‌మెంట్ ఎన్నికల్లో విజయానికి కీలకం. నియోజకర్గంలో గత ఎన్నికల్లో కొందరు నేతలు ప్రచారం ఎలా నిర్వహించినా.. పోల్ మేనేజ్‌మెంట్ పక్కాగా అమలు చేసి విజయం సాధించారు. మరికొందరు ప్రచారం హోరెత్తించి పోల్ మేనేజ్మఎంట్ విఫమైన ఓడిన సందర్భాలు ఉన్నాయి. గత అనుభవాలతో అన్ని పార్టీల నేతలు ఓటరుకు తాయిలాలు నేరుగా అందించడంతో పాటు పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లి ఓటు వేయించే దాకా పక్కా ప్రణాళజకతో అప్రమత్తంగా ఉంటున్నారు. ఇవన్నీ సాఫీగా సాగేలా కమిటీలు నియమించి నమ్మకమైన నేతలు, బంధువులకు కుటుంబ సభ్యులకు ఇంచార్జీ బాధ్యతలు అప్పగించారు.



# ఎన్నికల వేళ.. కనురెప్పల మాటున కరెన్సీ సిద్ధం..?

- నిఘా నేత్రాలకు అందని ఆచూకి - దొరికిన డబ్బంతా....వ్యాపారసంస్థలదే
- మౌనం దాల్చిన ఓటరు.....అంతా నిశ్శబ్ధం..
- మద్యం...డబ్బుల పంపిణితో ఓటు రూటు మారనున్నదా...?

**హుజుర్‌నగర్(గరిడేపల్లి) నవంబర్ 26 ప్రభాతవార్త :** ఎన్నికల సమరంలో పార్టీల ప్రచారాలకు ఇక మూడురోజుల సమయమే మిగిలివుంది...ఎన్నికల బరిలో సమరశంఖారావం పూనిన ప్రధాన పార్టీలు, ఇతర అభ్యర్థులు చివరి ఆఖరి అస్త్రాలను ఓటర్‌పై వదిలేందుకు రంగం సిద్దం చేసుకుంటున్నారు...నిన్నటి వరకు ప్రచారాలు ఒక ఎత్తు రానున్న 48 గంటలలో ప్రచారాలు ఒక ఎత్తు....ఇన్ని రోజులు చేసిన ప్రచారాలకు కాస్తంత మసాల చేర్చి అంటే కావల్సి నంత మద్యం, డబ్బులు అందించి ఊపు తీసుకురానున్నారు....ప్రధాన పార్టీలకు చెందిన నియోజకవర్గ స్థాయి నుంచి మండల,గ్రామస్థాయి నాయకు లు కార్యకర్తలు చూసిన ఎదురుచూపులకు పలితం దక్కే రోజులు రానే వచ్చాయి...ఇన్ని రోజులు కష్టపడి గడప గడప ప్రచారాలు చేపట్టిన అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలకు ఉత్తేజం నింపి ఓటర్లు తమ పార్టీల వైపుకు తి ప్పుకునే సమయం వచ్చేసింది.... ఇన్ని రోజులు ఎవరేమన్నా... ఎన్ని అడిగినా...ఎంత చెప్పినా...కదలక... మెదలక ఉన్న అభ్యర్థులు ఇక తాము కదిలి....పార్టీ నాయకులను, కార్యకర్తలను కదిలించే రోజుకు పరిస్థితికి చేరుకుంది...ఇక చివరి ఆఖరి అస్త్రాలను ఓటరుపైకి వదిలేందుకు ఎవరికి వారు తన అనుచర, ఆత్మీయ వర్గాలతో రంగం సిద్దం చేసుకు(ంటు)న్నారనటంలో ఎవరికైనా సందేహం ఉంటే అది పొరపాటే మరి....! స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల కమీషన్ ఎంత పవర్‌ఫుల్ అయినా..... చూసుకునే వారికి చూసుకునేంత..... చేసుకునేంతవారికి చేసుకు నేంత మార్గాలు ఉన్నాయంటే ఎవరైనా కాదంటారా....? ఎన్నికల కమీషన్ ఆధ్వర్యంలో ఎన్ని నిఘా నేత్రాలను ఏర్పాటు చేసినా... ఎంతమంది పోలీసులు తనికీలు చేసినా....ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు పెట్టినా.....ఎన్నికల స మయం దగ్గర పడుతుండటంతో కనురెప్పల మాటున కరెన్సీ సిద్దమైంది... ఇక ఎన్నికల షెడ్యూల విడుదల అయి నప్పటికి చెక్‌పోస్టుల వద్ద దొరికినవి...ఐటి దాడులలో దొరికినవి.... పోలీసులు తనీకిలలో దొరికిన డబ్బంతా......వ్యాపారస్తులదే.... మరికొన్ని వ్యాపార సంస్థలదే అన్నది అందరికి తెలిసిందే... కోట్లలో.... అయినా.. లక్షల్లో అయినా దొరికిన డబ్బు జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు రాజకీయ పార్టీలకు చెందినదిగా గుర్తించిన దాఖలాలు కనిపించడంలేదు....అయినా ప్రతి ఎన్నికల సమయంలో మద్యం, డబ్బు పంపిణి ఓటరుకు అందుతూనే ఉంది....కాని నిఘా నేత్రాలకు మాత్రం ఎన్నికల సమయంలో ఇంత డబ్బు ఎక్కడనుంచి వస్తుంది...ఎలా పం పిణి అవుతుందో ఆచూకి మాత్రం దొరకటం లేదన్నది వాస్తవం....అయినా ఎవరి విధులు వారు నిర్వహిస్తునే ఉన్నారు....రాజకీయ పార్టీలు ఎవరి పని వారు చేసుకుంటూనే ఉన్నారన్నది జగమెరిగిన సత్యం...కాదంటారా...? మౌనం దాల్చిన ఓటరు..: ఓట్లు వేసే సమయం దగ్గర పడుతున్నా కొద్ది అంతా నిశ్శబ్ధ వాతావరణమే కనిపిస్తుంది...ప్రధానంగా ఓటరు మౌనం దాల్చి పరిస్థితులను గమనిస్తున్నట్లుగా పరిస్థితి కనిపిస్తుంది...ఓటరు మౌనం వెనుక ఉన్న ఓట్ల సునామి రేపు ఎవరికి నష్టం చేస్తుందోనని పోటి చేస్తున్న అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు...ప్రధాన పార్టీల అభ్యర్థు లు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నా...లోలోపల ఎవరిరాక వల్ల లాభం.. ఎవరికపోక వల్ల నష్టం...ఇదేకాక ఓటరు అంతరంగం అర్ధంకాక ఎవరి అంచనాలు వారు వేసుకుని ఆత్మవిశ్వాసాన్ని పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనటంలో సందేహంలేదు.

**మద్యం....డబ్బు ఓటరు రూటు మారుస్తుందా...?**

ఎన్నికల్లో ఎవరికి ఓటు వేయాలో ఇప్పటికే ఓటరు పిక్స్ అయిపోయాడని కొందరు....లేదు పోటాపోటీగా నిలిచే ప్రధాన పార్టీల అభ్యర్థులకు పిఫ్టీ..పిఫ్టీ చాన్స్ ఉంటుందని కొందరు ఇలా పట్టణాల్లో.... మండల కేంద్రాల్లో .....గ్రామాల్లోని ప్రధాన కూడలి వద్ద ఏ నలుగురు కలిసినా ఇలా చర్చించుకోవటం కనిపిస్తుంది...ఇప్పటి వరకు ఎన్ని ప్రచారాలు చేసిన చివరి రెండు రోజులు కీలకంగా మారుతాయని...మారుతున్న సమాజం...ఓటరు ఆలోచన శైలి గతంలో కంటే మారిందని...మద్యం, డబ్బు పంపిణి జరిగితే ఓటరు రూటు మారే అవకాశం ఉంటుందని కొందరు అంటుండుగా....మరికొందరు ఇప్పటికే ఏపార్టీకి వేయాలో నిర్ణయించుకున్న ఓటరు ఏది పంపిణి చేసినా మారడు అన్న చర్చలు విపరీతంగా జరుగుతున్నాయి...ఇది ఇలా ఉండగా రాజకీయ విశ్లేషకులు మాత్రం పార్టీల ప నితీరు...తీసుకున్న ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు మాత్రమే ఓటరుపై ఎక్కువగా ప్రభావం చూపిస్తుందని,,,మద్యం,డబ్బు కొంతమేరకు మాత్రమే ఎన్నికలలో ప్రభావం చూపుతుందని పేర్కొనటం గమనార్హం..ఏది ఏమైనప్పటికి ఎన్నికల్లో అభ్యర్థులు సర్వ శక్తులు ఒడ్డి విజయం సాధించేందుకు అన్ని రకాల అస్త్రాలను సిద్దం చే సుకుంటున్నారు...ఎవరెన్ని వ్యూహాలు పన్నినా...రాజకీయ ఎత్తుగడలు వేసినా చివరికి విజయం వరించేది ఒకరి నే....ఆ ఒకరు ఎవరనేది...ప్రజల నిశ్శబ్ధం వెనుక ఉన్న ఓటు తేల్చనుంది...అప్పటివరకు వేచిచూడాల్సిందే.

### ఎన్నికల దృష్ట్యా ఓటర్లు, ప్రజలు ఎన్నికల నిభందనలు,

# పోలీస్ సూచనలు పాటించాలి

- జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే



**సూర్యాపేటక్రైం, నవంబర్ 26, ప్రభాతవార్త:** ఎన్నికల సమయం సమీపిస్తున్నందున 28న తేదీ సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికల రోజైన 30వ తేదీ సాయంత్రం వరకు ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా 48 గంటల నిబందనలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే ఐపీఎస్ తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలు జరగనున్న రోజు ముందు 48 గంటల నుండి నిబందనల ప్రకారం స్థానికేతరులు, ఓటర్లు కానివారు గ్రామాల్లో, వార్డుల్లో ఆశ్రయం తీసుకుని ఉండరాదు అని ఎస్పీ వివరించారు. హోటల్స్, లాడ్జల నందు కొత్త వ్యక్తులను ఉండనివ్వవద్దు, కొత్త వ్యక్తులకు గ్రామాల్లో ఆశ్రయం కల్పించవద్దు అని తెలిపారు. నిబంధనలకు విరుద్దంగా ఎవరైనా ప్రవర్తించిన, నిబంధనలు ఉల్లంఘించిన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ పాలనలోనే మైనార్టీల సంక్షేమం



**మాడ్గులపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత వ్వంలోని బిఆర్ఎస్ పార్టీ పాలనలోనే మైనార్టీల సంక్షేమం సాధ్యమైందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆదివారం మండలంలోని తోపుచర్ల, ఇస్కబావిగూడెం, సీత్యాతండా గ్రామపంచాయతీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో మైనార్టీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో వందలాది రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పి ఖబరాస్తాన్ మస్జీద్‌లను నిర్మించి ఇమామ్ మౌజమ్‌లకు గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడానికి మిర్యాలగూడలో బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్ల మోతు భాస్కర్‌రావును మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు షేక్ ఇమామ్ అలీ, వల్లెపు వీరన్న, బొప్పని శ్రీనివాస్, షేక్ ఖాసింబీ, జరీనాబేగం, ఖాదర్‌బీ, హుస్సే న్‌బీ, హైమత్, ఆఫ్రిన్, శమీమ్, జానిబేగం, యాకుబ్‌బీ, సల్మాజూవేరియా తదితరులున్నారు.

## గాదరి కిషోర్‌కి మద్దతుగా గానుగబండలో భారీ ర్యాలీ

**తుంగతుర్తి, నవంబర్ 26 ప్రభాతవార్త:** తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామపంచాయతీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లు రామచం ద్రారెడ్డి మాట్లాడుతూ గాదరి కిషోర్‌కుమార్ తుంగతుర్తి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పథంలో ముందుండి నడిపించారన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, గృహలక్ష్మి, తదితర పథకాలతో ప్రతి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. తుంగతుర్తి మండలం గానుగబండ గ్రామపంచాయతీలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుతం అన్ని రోడ్లను సిసి రోడ్లు వేయించిన ఘనత కిషోర్‌కే దక్కుతుందని అన్నారు. ప్రతి ఒక్క వ్యక్తి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మండల కోశాధికారి గుండగాని దుర్గయ్య, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీను, గ్రామశాఖ మాజీ అధ్యక్షులు కంచర్ల కుశలవరెడ్డి, ఉపసర్పంచ్ పోలేపాక పరమేష్, ఉపాధ్యాక్షులు జట్టంగి రమేష్,యూత్ అధ్యక్షుడు పంజాల ప్రవీణ్, పి.సోమయ్య, కట్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే





**ఆలేరు, జూలై 13, ప్రభాతవార్త :** రైతుల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో ఏఎన్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ బారతదేశానికి అన్నం పెట్టే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని రైతులను నిండుగా ముంచిన ప్రభుత్వం కాంగ్రెస్ అని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలని అన్నారు. డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రబుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంట్ సరపరా చేస్తుందని అన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రైతులకు మూడు గంటలు కరెంట్ చాలు అని, కాంగ్రెస్ పార్టీ రైతుల వ్యతిరేకి అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రబుత్వంలో ఒక లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం పండించేవారని, తెలంగాణ ప్రబుత్వంలో కోటి 30 లక్షల ధాన్యం టన్నుల ధాన్యం పండిస్తున్నారని చెప్పారు. సస్యశ్యామలంగా మారిందని కొనియాడారు. రేపు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మూడు గంటలు మూడు గంటలే ఇస్తుందని, అందుకే మూడు గంటల కరెంట్ కావాలా 24 గంటల కరెంట్ కావాలని అని ప్రజలను ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే ఏర్పడుతుందని బీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి మోతుపల్లి నర్సింహులు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాల ఎక్కడినుండైనా పోటీకి సిద్దమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశిస్తే పోటీ చేయడానికి ఎక్కడి నుండి అయినా కేసీఆర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని అన్నారు. కేసీఆర్ ఆశీస్సులు నాకు ఖచ్చితంగా ఉన్నాయని అన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేయకుండా ఉండడానికి నేనేమైనా సన్యాసినా అన్నారు. ఆలేరు నియోజకవర్గం నుండి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత నాకే దక్కిందని చెప్పారు. ఏ పార్టీ అవకాశం ఇవ్వకపోయినా ఆలేరు ప్రజలు ఇండిపెండెంట్‌గా గుర్తించారు. అనంతరం గురువారం నూతన మార్కెట్ కమిటీ ప్రమాదం ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ ప్రభుత్వం హాయంలో ఎస్సీ రిజర్వేషన్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని, దేశంలో ఎక్కడ లేని విధంగా రైతుబంధు రైతు బీమా ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని, ప్రపంచ రాష్ట్రాలన్ని తెలంగాణ వైపే చూస్తున్నాయని కొనియాడారు. ముందుగా స్థానిక పాల సెంటర్ నుంచి ఏఎన్ఆర్ గార్డెన్ వరకు డిజె సౌండ్‌లతో ఒగ్గు కళాకారులతో మహిళలు బోనాలతో బారీగా ర్యాలీ చేపట్టారు. నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మోత్కుపల్లి జ్యోతి, వైస్ చైర్మన్‌గా పోరెడ్డి శ్రీనివాస్ డైరెక్టర్‌లుగా కొరుకొప్పుల కిష్టయ్య కుండే సంపత్, పత్తి వెంకటేష్, వాషికంటి శ్రీను, గుట్టపర్తి బాలరాజు, మార్ల నాగరాజు, చీర ఎగ్గి అశోక్, గూగుల్లో మోతి నాయక్, ఉప్పల్ అంటి సత్యనారాయణ, ఇల్లందుల మల్లేష్, ఇమిడి రామిరెడ్డి, ఏసీ రెడ్డి మహేందర్‌రెడ్డి, మార్కెట్ అధికారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మదర్‌డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, జెడ్‌పీ వైస్ చైర్మన్ బీకు నాయక్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, మండల అద్యక్షులు గంగుల శ్రీనివాస్, మాజీ పట్టణ మొరిగాడి వెంకటేష్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, మురళి, దయ్యాల సంపత్, యూత్ అద్యక్షులు పూల శ్రవణ్, ఆత్మ చైర్మన్ జెల్లీ నర్సింహులు, ముదికొండ శ్రీకాంత్, అంజన్‌కుమార్, పల్లె మహేష్, దొంతుల ఎల్లేష్, సంగి నాగరాజు, జింకల రామకృష్ణ, పంతం కృష్ణ, ఎండీ ఫయాజ్, మన్నే సంతోష్, అందె బారత్, ప్రశాంత్, మూర్చల రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి : జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు




**సూర్యాపేట,జులై 13, ప్రభాతవార్త :** జిల్లాలో యస్.సి./యస్.టి అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పోలీస్, సంబంధిత అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటోరింగ్ కమిటీ సమావేశం లో జిల్లా యస్.పి. రాజేంద్రప్రసాద్, అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత కేశవ్, యస్. మోహన్ రావు తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా ప్రతి మూడు నెలలోకసారి సమావేశం ఏర్పాటు చేసి బాధితుల సమస్యల పై సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కోర్డులలో ఉన్న కేసులు పరిష్కారం అయ్యేలా కమిటీ సభ్యులు కృషి కూడా చేయాలని అన్నారు. జిల్లాలో 109 అట్రాసిటీ కేసుల పరిష్కారంలో భాగంగా ఇప్పటి వరకు 36 మందికి దాదాపు రూ.26 లక్షలు చెల్లించడం జరిగిందని తెలిపారు. సూర్యాపేట కోదాడ సబ్ సబ్ డివిజన్ల పరిధిలో 21 కేసులు వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్నాయని, బడ్జెట్ కేటాయింపు, కేసుల పరిష్కారం, పెండింగ్ కేసులు తదితర అంశాలపై కలెక్టర్ ఈ సందర్బంగా చర్చించారు. సమ సమావేశంలో భాగంగా కమిటీ సభ్యులు బాధితుల సమస్యలపై కలెక్టర్ కి వివరించారు. అనంతరం సబ్ డివిజన్ ల వారిగా వివిధ కేసుల పై సమీక్షించారు ఈ సమావేశంలో ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డి.యస్.డి.ఓ దయానంద రాణి, ఈ. డి యస్.సి. కార్పొరేషన్ శిరీష, డిటీడీఓ శంకర్, డి.యస్.పి లు నాగభూషణం, రవి, కమిటీ సభ్యులు సి.హేచ్. చిన్న రాములు, జి.సైదులు, యన్. ప్రకాష్ బాబు, జి.అచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు



# పోలీస్ శాఖ నేరాలు, గోరాలు, క్రైమ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి : డీసీపీ రాజేష్ చంద్ర



**వలిగొండ ప్రభాతవార్త:** పోలీస్ శాఖ నేరాలు, గోరాలు క్రైమ్స్ పై అప్రమత్తంగా వ్యవహరించాలని భువనగిరి జోన్ డీసీపీ రాజేష్ చంద్ర సూచించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో చౌటుప్పల్ డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. పోలీసులు నేరాల నియంత్రణకు అప్రమత్తంగా ఉండి శాంతి భద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యక్రమ నిర్మూలణకు నిఘా పెంచి కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల పట్ల ఆలసత్యం వహిస్తే, మామూళ్ల వసూలుకు పాటుపడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతందని సిబ్బందిని హెచ్చరించారు. కుటుంభతగాదాలలో కౌన్సిలింగ్ ద్వారా పరిక్షించి భరోసా నివ్వాలని అన్నారు. అందుకు భువనగిరిలో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భూతగాదాలలో పోలీసులు హద్దును దాటి వ్యవహరించవద్దని అన్నారు. గంజాయి, డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య, రామన్నపేట సీఐ మోతీరాం, చౌటుప్పల్ సీఐలు మహేష్, దేవేందర్, స్థానిక ఎస్ఐ పెంద్యాల ప్రభాకర్, ఎస్ఐలు దిలీప్, దేవేందర్, నాగరాజు, విక్రమ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నాగరాజు, లక్ష్మయ్య, స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళకు మౌలిక సదుపాయాల కల్పన త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి**



**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:** నిర్మాణం పూర్తి అయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళకు మౌలిక సదుపాయాల కల్పన త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన చాంబర్‌లో హౌసింగ్ పిడి, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 8155 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు మంజూరు కాగా 294 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పంపిణీ చేశామన్నారు. 2593 డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళ నిర్మాణాలు పూర్తయి పంపిణీ సిద్దంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆయా ఇల్లు నిర్మాణాలు పూర్తయి మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా డ్రైనేజీ, రోడ్లు, నీటి సదుపాయం, ఎలక్ట్రీసిటీ సౌకర్యాలు వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంకా కొన్ని మండలాలలో గ్రౌండింగ్ పూర్తి అయిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళు నిర్మాణంలో వివిధ దశలో ఉన్న వాటి పూర్తి వివరాలు ఆధికారులను,ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. పంపిణీకి సిద్దంగా ఉన్న ఇండ్ల వివరాలను స్థానిక శాసన సభ్యులకు తగు సమాచార నిమిత్తం తెలియజేయాలన్నారు. ఇంకా మండల స్థాయిలో ఏదైనా సమస్యలు ఉంటే ఆర్డీవోలు, తహశీల్దార్‌లతో చర్చించాలన్నారు. అప్పటికి సమస్యలు పరిష్కారం కాకపోతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన అధికారులను కోరారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి రాజకుమార్, ఆర్అండ్‌బి బిఎస్ఇ నరసింహ, పిఆర్ఎస్ఈ జెబివికె ప్రసాద్, నల్లగొండ పంచాయతీ రాజ్ ఈఈ కె.తిరుపతయన్య, మిర్యాలగూడ, ఈఈ మాధవి, ఆర్అండ్‌బి ఈఈ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15వ తేది నుండి బీసీలకు ఆర్థిక సహాయం అందజేయాలి

**రాష్ట్ర బిసి సంక్షేమం,**

**పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : ఈనెల 15వ తేది నుండి బీసీలకు ఆర్థిక సహాయం అందజేయాలని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. గురువారం నాడు బిసిలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం పై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి మంత్రి పాల్గొనగా, హైదరాబాద్ రాష్ట్ర సచివాలయం నుండి బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలోని బిసిలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. బిసి కులవృత్తి, చేతి వృత్తిదారులకు 1లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయుటకు లబ్దిదారులకు 1లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయుటకు లబ్దిదారుల ఎంపిక తొలి విడత జాబితాపై కలెక్టర్లు, బిసి సంక్షేమ అదికారులను జిల్లాల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్నందుకు వీరి నుండి 119 నియోజకవర్గాల నుండి ప్రతీ నెల 50 మందికి చొప్పున లబ్దిదారులను ఎంపిక చేసి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. బిసి సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వము బిసిలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడానికి ప్రత్యేక దృష్టి సారించినందున జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సమన్వయంతో పనిచేయాలన్నారు. నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా కొన్ని నియోజకవర్గాల కేంద్రాలు ఏ జిల్లా పరిధిలోకి వస్తాయో ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఆర్థిక సహాయం పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో మొత్తం 40810 దరఖాస్తులు ఆన్‌లైన్ నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇందులో 11267 దరఖాస్తులు నియోజకవర్గాల వారిగా ఆర్థిక సహాయం అందజేయుటకు కమిటి నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా 2348 దరఖాస్తులు ఎంపిడీవోల పరిధిలో పెండింగ్‌లో ఉన్నట్లు ఆయన వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో బిసివెల్ఫేర్ ఆఫీసర్ ఖాజానిజాం అలీ అఫ్సర్ పాల్గొన్నారు.



# షీ టీమ్స్ పై అవగాహన సదస్సు



సూర్యాపేట, జులై 13, ప్రభాతవార్త : సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీ యస్ రాజేంద్ర ప్రసాద్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు షీ టీమ్స్ ఇన్చార్జి సూర్యాపేట డిఎస్పి పరికే నాగభూషణం గారి ఆధ్వర్యంలో సూర్యాపేట షీ టీం ఎస్సై బాలు నాయక్ గారి సహకారంతో షీ టీమ్స్ ఏ ఎస్ ఐ పాండు నాయక్ గారు పట్టణంలోని బాల శ్రీనిధి కళాశాల లో షీ టీమ్స్, సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు మరియు పిల్లల భద్రత గురించి, పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కళాబృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ,100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి,సెల్ ఫోన్ వలన కలిగే అనర్దాల గురించి, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆట, పాటల ద్వారా కళాశాల విద్యార్థి విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యపేట షీ టీం ఏ ఎస్ ఐ పాండు నాయక్ గారు, శ్రీనిధి కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి గారు,కరస్పాండెంట్ యాదవ రెడ్డి గారు, షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జాఫర్ గారు, హెడ్ కానిస్టేబుల్ యాల్లారెడ్డి గారు, మహిళ కానిస్టేబుల్ సాయి జ్యోతి గారు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోవయ్య, నాగార్జున,కృష్ణ విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి చేరిక : ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త. జూలై 13ః ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం హాలియా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలగిరి(సాగర్) మండలం నేతాపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ప్రతి ఒక్క ఇంటికి అందుతున్నటువంటి అనేక రకాల సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, ఎంపీటీసీ సలహాదారులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బిక్షనాయక్, సురభి రాంబాబు, జాల పాపయ్య, జంగాల లక్ష్మమ్మ, పెద్దబోయిన వెంకటేశ్వర్లు, శాంతిబాబు, నాగయ్య, గమయ్య, బొల్లేపల్లి వెంకటేశ్వర్లు, గురవయ్య, సైదులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రైతు ప్రభుత్వం అంటే బిఆర్ఎస్సే..

- కరెంటుపై కనీస అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు
- వ్యవసాయానికి 3 గంటలు కరెంటు చాలనడం దుర్మార్గం
- రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై నిరసన
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 13 ప్రభాతవార్త : దేశంలోనే రైతు ప్రభుత్వం అంటే బిఆర్ఎస్ ప్రభుత్వమని ముఖ్యమ oత్రి కెసిఆర్ సారధ్యంలో వ్యవసాయాన్ని దండగలా కాకుండా పండుగలా చేసుకుంటున్నారని ఎమె ్మల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఉచిత కరెంటుపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు నిరసనకార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల ద్వారా కాంగ్రెస్ పార్టీ కపట విధానాలు బయటపడ్డాయన్నారు. కెసిఆర్ ప్రభుత్వమంటేనే రైతు ప్రభుత ్వమని, రైతు ప్రభుత్వమంటేనే దేశంలో కెసిఆర్ పేరు చెపుతున్నారన్నారు. మహారాష్ట్రలో రైతులు తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ పాలసీ, వాటిని అమలు చేస్తున్న తీరును చూసి ఆశ్చర్యపోతున్నారన్నారు. రేవంత్‌రెడ్డి అమెరికాలో చేసినటువంటి వ్యాఖ్యలు చూస్తుంటే వారికి కనీసం తెలంగాణ వ్యవసాయం, విస్తీర్ణం, నీటిపారుదల, విద్యుత్‌శక్తి వంటి వనరులపైన కనీస అవగాహన కూడా లేదని తెలుస్తుందన్నారు. గతంలో తెలుగుదేశం హయాంలో వ్యవసాయాన్ని కుంటువడేశారని, ఇపుడు ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో వ్యవసాయాన్ని రైతులు పండగలా చేసుకునే విధంగా 24గంటలు ఉచిత కరెంట్ ఇస్తుంటే కాంగ్రెస్ నాయకులకు అవగాహన లేకుండా వ్యవసాయాన్ని 3 గంటలు చాలు అనటం వారి దుర్మార్గమైనటువంటి ఆలోచనలని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, వైస్ చైర్మన్ జక్కు ల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు, అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దు

- రాజీనామా పత్రంతో ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్
- కోమటిరెడ్డి సవాల్‌కు ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ప్రతి సవాల్
- రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



మునగాల, జులై 13 ప్రభాతవార్త : కాంగ్రెస్ నాయకుల మాటలను రైతులు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రైతుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రైతుల కోసం 10 గంటల విద్యుత్ ఇవ్వడం లేదని చేసిన సవాల్‌కు పై అంటూ రాజీనామా పత్రంతో ధర్నాలో పాల్గొన్నారు. కాగా ఎమ్మెల్యే ప్రతి సవాల్‌కు దీటుగా తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. మండు వేసవిలో కూడా కోతలు లేకుండా ప్రజలకు, వినియోగదారులకు విద్యుత్ ఇచ్చిన ఘనత సీఎం కెసిఆర్‌దేనన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ అవాక్కులు చవాకులు పేలుతున్నారన్నారు. ఈ ఎంపి కోమటిరెడ్డి ఎదురుపడి నిలవలేక గెర్రాజ్జురయ్యారని పలువురు పార్టీ నాయకులు విమర్శించారు. అనంతరం వందలాది మంది రైతులతో కలిసి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వానికి రైతుల నుండి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక కాంగ్రెస్ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి చెందిన దేశాలకు కార్యక్రమంలో నియోజవవర్గ స్థాయిలో ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతు సమన్వయ సమితి నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భాషా పండిత్యాన్ని అవపోసిన పట్టిన ప్రజ్ఞాశాలి కొమర్రాజు





## మాతృభాషా పరిరక్షణకు పాటుపడాలి

## పరాయి భాషపై మోజు తగ్గాలి

## కొమర్రాజు శత వర్ధంతి సభలో మంత్రులు జగదీష్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి

**నడిగూడెం, జూలై 13 ప్రభాతవార్త :** భాషా పాండిత్యాన్ని అవపోసిన పట్టిన ప్రజ్ఞాశాలి. సాంస్కృతిక పునరుజ్జీవనానికి నిరంతరం కృషి చేసిన మహా మనిషి విజ్ఞాన చంద్రిక గ్రంధ మ ండలి, విజ్ఞాన చంద్రిక పరిషత్ సంస్థల నిర్మాణానికి విజ్ఞాన సర్వస్వ రచనకు నిరంతరం పాటుపడిన, విజ్ఞాన వీచికలను ప్రసరింపజేసిన దారి దీపం. జీవితంలో అనుక్షణం పరిశోధనే ప్రాణంగా భాషా చరిత్ర, సాహిత్యాలను తెలుగు జాతికి అందించిన తెలుగు వారిని ఆధునికం వైపు నడిపించిన మహనీయుడు కొమర్రాజు వెంకటలక్ష్మణరావు అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. నడిగూడెం కోటలో గురువారం కొమర్రాజు లక్ష్మణ్‌రావు శత వర్ధంతి సభను డక్కన్ ఆర్కియాలజి కల్చరల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ముందుగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రులు జగదీష్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డిలు మాట్లాడుతూ భాషా పాండిత్యాన్ని అవపోసిన పట్టిన ప్రజ్ఞాశాలి కొమర్రాజు అని పేర్కొన్నారు. మాతృబాషా పరిరక్షణకు పాటుపడాలన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను ప్రతిబింబించేది మాతృభాష అన్నారు. పరాయి భాషపై మోజు తగ్గించుకోవాలన్నారు. భాషతోనే భావాన్ని వ్యక్తీకరించవచ్చున్నారు. మాతృభాష దురభిమానం కాకూడదన్నారు. అమ్మ భాష మీద ప్రేమ ఉండాలన్నారు. సృష్టిలో ప్రాణ జీవులకు అమ్మ ఎంత అవసరమో అవే ప్రాణులు జీవితంలో మనుగడ సాధించేందుకు భాష అంతటి అవసరమని గుర్తించాలన్నారు. మాతృభాషలు అంతరించిపోవడానికి సామ్రాజ్యవాదం, ప్రపంచీకరణ కారణమన్నారు. మాతృభాష పరిరక్షణకు ఉద్యమం చేయాల్సి వస్తుందని ఊహించలేదన్నారు. నిరాధరణకు గురవుతున్న మాతృభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నైతిక నియమంగా పెట్టుకుని భాషా పరిరక్షణకు తోడ్పడాలన్నారు. భాషతోనే విజ్ఞాన సముపార్జన సాధ్యపడుతుందన్నారు. విజ్ఞానవంతులుగా తయారు కావడానికి భాష ఒక ఆయుధమన్నారు. ఆధునిక యుగంలో పటుత్వం, ప్రాధాన్యత తగ్గిపోతున్న మాతృభాషలపై ప్రేమను పెంచుకోవాలని, పలు రాష్ట్రాల్లో అమలవుతున్న భాషలను ఉదహరించారు. కొమర్రాజు నడయాడిన నడిగూడెం గడ్డ ఎంతో చరిత్ర కలిగి ఉందని గుర్తు చేశారు. మాతృభాషను బతికించుకున్నప్పుడే భాష గొప్పదనం, తియ్యదనం అర్ధమవుతుందన్నారు. జాతీయ జెండా రూపకల్పన నడిగూడెం కోటలోనే జరిగిందని, సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటం ఇక్కడి నుండే ప్రారంభమైందని, సాహిత్యానికి నాంది కూడా ఇక్కడే పలికారని ఈ ప్రాంత చరిత్రను వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ సోమా భరత్‌కుమార్, జస్టిస్ రామలింగేశ్వరరావు, మాజీ మంత్రి మండలి బుద్ధప్రసాద్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ముక్తేశ్వరరావు, తెలుగు భాషా ఉద్యమ సమాఖ్య గౌరవ ఉపాధ్యక్షుడు సాముల రమేష్‌బాబు, ఆంధ్రపత్రిక సంపాదకులు మాశర్మ, తెలుగు భాషోద్యమ సమాఖ్య అధ్యక్షుడు ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు, చరిత్ర పరిశోధకులు జితేంద్రబాబు, డాక్రి డైరెక్టర్ హిమబిందు, వేముల వెంకటేశ్వర్లు, ఖలీల్ అహ్మద్, సామినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్మృతి గ్రంధాలను మంత్రులు ఆవిష్కరించారు. కొమర్రాజు లక్ష్మణరావు సాహితీ సమాఖ్య సభ్యులు మంత్రులను, సభకు హాజరైన అతిధులను సన్మానించారు.




# భువనగిరి పోర్టుకు మాస్టర్ ప్లాన్



## టూరిజం అధికారులతో కలెక్టర్ సమావేశం

**భువనగిరి ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా టూరిజం శాఖ యాదాద్రి భువనగిరికి పూర్వ వైభవంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో డిపిఆర్ తయారు చేయుటకు వచ్చిన సిబ్బంది గంగాధరం టీం లీడర్ ట్రుబుల్ ముఖర్జీ మార్కెటింగ్ ఎక్స్పర్ట్ ఎం.సుమతి పీఎం అండ్ యుపి శశకుమార్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మిస్టర్ శ్రీధర్ యుపి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసారు. తదుపరి భువనగిరి పోర్ట్‌కు సంబంధించి మాస్టర్ ప్లాన్ తయారు చేయుటకు గాను తగిన సలహాలను సూచనలు జిల్లా కలెక్టర్ నుండి సేకరించడం జరిగింది. మాస్టర్ ప్లాన్ ఎలా ఉండాలి హాస్పిలాటిస్ ఫెసిలిటీస్ ఎలా ఉండాలి, పార్క్ ఎలా ఉండాలి, రోడ్లు ఎలా ఉండాలి, లైటింగ్ సిస్టం ఎలా ఉండాలి, ఇంకా అవసరమైన ఏర్పాట్లపైన సుధీర్ఘముముగా సమావేశంలో జరపడం జరిగింది. ఇందులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి నాగిరెడ్డి, జిల్లా టూరిజం అధికారి కే.ధనంజనేయులు, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, మౌంటినీరు అన్వితరెడ్డి పాల్గొన్నారు. ఇందులో ముఖ్యంగా జిల్లా కలెక్టర్ యోగా మెడిటేషన్ ఉండాలని భువనగిరి పోర్టు చుట్టూ ఆర్ రోడ్ కనెక్టివిటీ గురించి అవసరం ఉన్నంత పార్కింగ్ ఉండాలని రాక్ క్లైమ్బింగ్ ఇన్ ఇన్స్టిట్యూట్‌కు సంబంధించి చర్చించడం జరిగింది. ఈ భువనగిరి పోర్టు టూరిజం హబ్‌గా తయారైతే ఎంతోమందికి ఉపాధి కలుగుతుందని కూడా తెలియజేవారు.



ఫోటో: ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న డిసిఎం డ్రైవర్లు(ఎంఎల్04.జెపిజి)

వాహనదారుడిపై కానిస్టేబుల్ దాడి

విరిగిన వేళ్ళు, పోలీసులకు ఫిర్యాదు

మిర్యాలగూడ క్రైం, జూలై 13 ప్రభాతవార్త

విదుల్లో ఉన్న కానిస్టేబుల్ బైక్ నడుపుతున్న వ్యక్తిపై దాడి చేయగా చేయి విరిగిన సంఘటన మిర్యాలగూడ పట్టణ శివారులో బుధవారం రాత్రి జరిగింది. బాధితుడు ఎర్ర సైదులు తెలిపిన వివరాల ప్రకారం ..డిసిఎం డ్రైవర్‌గా పనిచేస్తూ విధుల అనంతరం బైక్‌పై స్వగ్రామం త్రిపురారం మండలం బాబుసాయిపేట వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఎఫ్‌సిఐ వద్ద డ్రంక్‌డ్రైవ్ తనిఖీ చేస్తున్న ఓ కానిస్టేబుల్ బైక్ అపి తాళం తీసుకున్నాడు. తాళం ఇవ్వమని కోరితే లాఠీతో కొట్టి స్టేషన్‌కు తరలించి అక్కడ కూడా కొట్టారని అరోపించారు. పోలీసుల దాడిలో సైదులు చేయి వేళ్లు విరిగాయి. నిరసనగా గురువారం పట్టణ ట్రాఫిక్ స్టేషన్ ఎదుట డిసిఎం డ్రైవర్లు అందోళన చేసి దీంతో బాధితుడు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

## -దిష్టిబొమ్మ దగ్ధం

## -క్షమాపణలు చెప్పకపోతే కాంగ్రెస్ నాయకులను తిరగనివన్వం

## -ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

**భువనగిరి ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యవసాయ విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం బాబు జగ్జీవన్‌రావు చౌరస్తాలో ధర్నా నిర్వహించి, రేవంత్‌రెడ్డి బొమ్మను దగ్ధం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అంనతరం ధర్నాను ఉద్దేశించి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చే 24 గంటల ఉచిత విద్యుత్‌ను రద్దు చేసి మూడు గంటల విద్యుత్ మాత్రమే ఇవ్వాలని అన్న రేవంత్‌రెడ్డి మాటలు కాంగ్రెస్ పార్టీ యొక్క రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనమని, తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్ వల్లనే రైతులు పంటలు పుష్కలంగా పండించుకుంటున్నారని, మళ్ళీ మూడు గంటల కరెంట్ ఇస్తే గత ప్రభుత్వాల హయాంలో రైతులు అనుభవించిన గోసలు పునరావృత్తం మవుతాయని తెలిసికూడా రేవంత్ ఈ రకమైన వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు పలు సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులతో పాటు రైతులకు సబ్సిడీపై విత్తనాలు, పనిముట్లు, రైతులు ఉచిత విద్యుత్‌తో, రైతుబంధుతో ఏ ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా ఉంటున్నారని, ఓర్వలేని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో లేనిపోని అపోహలు కల్పిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదన్నారు. మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని, ప్రతిపక్షాలకు సుస్పష్టమైనదని అందుకే కాంగ్రెస్ వారికి పిచ్చెక్కి మతి భ్రమించి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ రైతే రాజు అనే నినాదంతో రైతులకు రైతు బందు, రైతు భీమా, ఉచిత విద్యుత్ పథకాలతో రైతులకు పలు వసతులను కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజా అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో ప్రభుత్వం ఎంతో ముందంజలో ఉందని, తెలంగాణ జిల్లాలలో ఏ గ్రామానికి పోయినా బిఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ వారు మరోమారు ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలు మిమ్మలను రోడ్లపై కూడా తిరగనివ్వరని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కులపుల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఏవి కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, పోచంపల్లి ఎంపీపీ మాదుగుల ప్రభాకర్‌రెడ్డి, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపురి కవిత, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రైతు రాజ్యం కావాలా, రాక్షస రాజ్యం కావాలా...



-రేవంత్ రెడ్డి ఒక బ్లాక్ మెయిలర్

-ధరణి వల్ల ఆయన అక్రమ దందాలు సాగడం లేదు

-తెలుగుదేశం కూడా రైతు వ్యతిరేకే, చంద్రబాబు రైతులను పిట్టల్లా కాల్చి చంపించిన ఘనుడు...

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** ధరణి వద్దు 24 గంటల కరెంటు రద్దు అంటూ రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ కుట్రలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు చెన్నూర్ నియోజకవర్గ కేంద్రంలో రైతన్నలకు మద్దతుగా గాంధీ చౌక్ నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీ ధర్నాలో పాల్గొని కాంగ్రెస్ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన ప్రభుత్వ విప్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్, మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతును కాపాడుకునే కేసిఆర్ రాజ్యం కావాలా, రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకునే కాంగరగెస్ పార్టీ కావాలా రైతన్నలు ఆలోచించుకోవాలని పిలుపునిచ్చారు. అహంకార, మదంతో కాంగ్రెస్ నాయకులను గ్రామ గ్రామాన నిలదీయాలన్నారు. ఫ్లెక్సీలు, పోస్టర్లు, చర్చలు పెట్టి కాంగ్రెస్ స్వరూపాన్ని రైతులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు పాలనలో పెంచిన కరెంటు చార్జీలు తగ్గించమన్నందుకు బషీర్ బాగ్‌లో రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిన చరిత్ర గత ప్రభుత్వాలది. తెలంగాణ వస్తే రైతులు బాగుపడతారని 14 ఏళ్ల పాటు పోరాట ఉద్యమాన్ని కొనసాగించిన పార్టీ బిఆర్ఎస్ రైతుల కోసం పుట్టి, రైతుల కోసం పనిచేసే ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్, 9ఏళ్లలో కేసిఆర్ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చింది. రైతుల శ్రేయస్సు కోసం రైతుబంధు, రైతు భీమా, ఉచిత కరెంట్, ధరణి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి అనేక సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చింది. మిషన్ భగీరథ ద్వారా 45 వేల చెరువులను బాగు చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 24 గంటల ఉచిత విద్యుత్ అందించి రైతుకు వెసులుబాటు కల్పించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ గత ప్రభుత్వాల హాయంలో అర్ధరాత్రి, అపరాత్రుల్లో అందించే విద్యుత్ సరఫరా ద్వారా అనేక మంది రైతులు పాముకాటుకు , తేలు కాటుకు బలయ్యారు. అలాంటి దుస్థితి మళ్లీ కావాలా రైతులు ఆలోచించుకోవాలన్నారు. సకాలంలో ఎరువులు, రైతు బంధు సమితుల ఏర్పాటు, పండించిన ప్రతి గింజను 7వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు పెట్టి కొంటున్న రైతు సర్కార్‌ను చూసి కాంగ్రెస్ నాయకుల కళ్ళు, మండుతున్నాయి. రేవంత్ రెడ్డి ఒక బ్లాక్ మెయిలర్ ధరణి సైట్ వల్ల అతని భూ దందాలు సెటిల్‌మెంట్ సాగడం లేదని అక్కసుతో ధరణిని రద్దు చేయాలంటున్నాడు. రైతులపై కాంగ్రెస్ పార్టీ కక్ష కట్టింది. రైతు వ్యతిరేక విధానాలతో రైతులపై కుట్రలకు తెరతీస్తుంది. కాంగ్రెస్ ప్రబుత్వం వస్తే రైతుబంధు, రైతు భీమ, ఉచిత విద్యుత్, ధరణి వంటి రైతు సంక్షేమ పథకాలన్ని ఎత్తివేసే పరిస్థితులు వారి మాటల వల్ల తెలుస్తుంది. ఉచిత కరెంట్ వద్దు అన్న కరెంట్ పార్టీకి కరెంటు షాక్ తగిలేలా ప్రజలు బుద్ది చెప్పాలి. రైతులు ఎవరు అధైర్యపడవద్దని భరోసా కల్పించి తిరిగి రైతు సంక్షేమ పార్టీ మళ్లీ గెలుస్తుందని, మాకు భరోసానివ్వాలని, రైతులను కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నన్ని రోజులు రైతు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని హామీనిచ్చారు.

# మంచిర్యాల వార్త



## శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత బిఎన్ రావు హఠాన్మరణం



-నివాళులర్పించిన మందమర్రి శ్రీ చైతన్య స్కూల్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు

**మందమర్రి, ప్రభాతవార్త :** మందమర్రి శ్రీ చైతననయ స్కూల్‌లో శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత బిఎన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రిన్సిపల్ ఎ.నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రిన్సిపల్ ఎ.నవీన్ కుమార్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత బిఎన్ రావు హఠాన్మరణం శ్రీ చైతన్య విద్యాసంస్థలకు తీరని లోటని, విద్యార్థుల భవిష్యత్తుకు బాట వేసిన గొప్ప విద్యావేత్త అని ప్రిన్సిపాల్ ఎ.నవీన్ కుమార్ తెలిపారు. బిఆఎన్ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి విద్యార్థులు కలిసి మౌనం పాటించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలను నెకొల్పి విద్యార్థులను స్థాపించి విద్యార్థులకు ఉన్నత చదువులు అందించిన గొప్ప వ్యక్తిని అలాగే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అనేక మందికి ఉపాధి కల్పించి ఎంతో మందికి స్ఫూర్తికి నిలిచిన వ్యక్తి అలాంటి వ్యక్తి భౌతికంగా లేకపోవడం భాధాకరం అని ప్రిన్సిపాల్ ఎ.నవీన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ ఎర్ర సంపత్, సి.బ్యాచ్ ఇంచార్జ్ రమేష్ బాబు, ప్రైమరీ ఇంచార్జీ సునీత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. వీరితో పాటు పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఎజీఎం కనకరాజు, ఆర్.ఐ.కె.రాజు.ఎజెడ్ఎసి కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పఠనోత్సవంలో పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ



**మంచిర్యాల, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలానుసారం నిర్వహిస్తున్న పఠనోత్సవం కార్యక్రమంలో భాగంగాబుధవారం రోజు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు, కవి, రచయిత గుండేటి యోగెశ్వర్, భౌతికశాస్త్ర ఉపాధ్యయుడు చిమ్మని శ్రీనివాస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి మహనీయుల చరిత్ర, దేశభక్తి, పర్యావరణ పరిరక్షణ, నీతి కథలు, పలువురు కవుల సంకలనాలు, వ్యాసాలు, విజ్ఞాన శాస్త్రం, శాస్త్రవేత్తలు, పరిశోధనలకు సంబంధించిన పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి బహుకరించారు. తెలుగు భాషా ఉపాధ్యాయులు కోట ఉదయ్, ఆరే శ్రీనివాస వర్మ, ఇంచార్జి హెచ్.ఎం. వేణుగోపాల్‌కు బహుకరించి తమ ఉదారతను చాటుకొని ఆదర్శంగా నిలచారు. ఈ సందర్భంగా వారిని హెచ్.ఎం.మాడుగుల దుర్గయ్య, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ వేలాది పుస్తకాల ప్రతిరూపం ఒక పుస్తకం కావున ఎంతో విలువైన పుస్తక పఠనం అభిరుచి విద్యార్థులు యువత అలవర్చుకోవాలని వివిధ సందర్భాల్లో పుకాల్లో కానుకలుగా ఇస్తూ పుస్తక రచయితలను ప్రోత్సహించి పఠనోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజల ప్రాణాలంటే మీకు పట్టింపు లేదా...?

-ఇండ్లల్లో డంపింగ్ యార్డ్

-చెడు కాలుష్యతంతో రోగాల బారిన పడుతున్న ప్రజలు

-డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన సీపీఎం పార్టీ బృందం

-మున్సిపాలిటీ కమిషనర్, ప్రజాప్రతినిధులు డంపింగ్ యార్డ్‌ను సందర్శించాలి



**మంచిర్యాల, ప్రభాతవార్త :** మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని అండాలమ్మ కాలనీ ఆనుకోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పక్కనే స్థానిక మున్సిపాలిటీ అధికారులు డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీలోని అన్ని కాలనీలలో సేకరించిన చెడు వ్యర్థ పదార్థాలను, ఇక్కడకు తెచ్చి కాల్చడం ద్వారా గాలిలో కాలుష్యంతో, దుర్వాసనతో చుట్టూ పక్కన నివాసం ఉంటున్న ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు. ఆ చెడు కాలుష్యం గాలి పీల్చడం ద్వారా ప్రజలు ఊపిరితిత్తుల వ్యాధి బారిన పడుతున్నారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకముందే అధికారులు వెంటనే డంపింగ్ యార్డ్‌ను ఇక్కడి నుండి వేరే ప్రాంతానికి తరలించాలి. లేకుంటే అన్ని కాలనీ ప్రజలను ఐక్యం చేసి మంచిర్యాల మున్సిపాల్, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజేశ్వరి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, దుంపల రంజిత్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు, కే.ప్రేమ్ కుమార్ సీపిఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి శాంతిఖని గనిలో సింగరేణి కార్మికులపై తేనేటీగల దాడి



**బెల్లంపల్లి, ప్రభాతవార్త :** బెల్లంపల్లిలోని శాంతిఖని మైన్ ఆవరణలో సింగరేణి అధికారులు మైన్ సిబ్బంది 11 మంది పై తేనేటీగలు దాడి చేశాయి. వీరిని బెల్లంపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లని, సిబ్బందిని భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ రేగుంట చంద్రశేఖర్ కోరారు. వీరితో పాటు శాంతిఖని పిట్ సెక్రటరి దాసరి తిరుపతి గౌడ్, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి డిఆర్ శ్రీధర్, సహాయ కార్యదర్శి, బియ్యాల ఉపేందర్, బికేయం యు జిల్లా కార్యదర్శి గుండా చంద్ర మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ఐటెం నెం:08

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

*పెద్దవూర, నవంబర్ 26 ప్రభాతవార్త:*



పెద్దవూర మండల కేంద్రంలో జాతీయ నాయకుల విగ్రహాల కూడలీలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి కులమతాలకు అతీతంగా రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులిమాల కృష్ణారావు మాట్లాడుతూ విగ్రహాల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు వారి యొక్క ఆశయ సాధన కొరకు నిరంతరం ప్రజా సమస్యలపై ఎనలేని కృషి చేసిన అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తగరం శ్రీను, చిలుమల దుర్గయ్య, బొనికే విద్యాసాగర్, పెరిక నాగయ్య, మాతంగి శ్రీను, దేగవతి కిరణ్‌నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు బీమయ్య, ఎండి హైమద్ ఆలీ, పులిమాల జగ్గీవన్, ఊరె లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో పోలీసుల కవాతు


*పెద్దవూర, నవంబర్ 26 ప్రభాతవార్త:*



రాబోయే ఎన్నికల దృష్ట్యా పెద్దవూర ఎస్ఐ, స్టేషన్ సిబ్బంది, సిఆర్‌పిఎఫ్ పోలీస్‌వారు కలిసి పెద్దవూర మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో కుంకుడుచెట్టుతండా, చలకుర్తి, తుంగతుర్తి తదితర గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహించడం జరిగింది. రాబోయే ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు అందరూ సహకరించి, గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, ఎవరైనా ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.

## పోలింగ్ కేంద్రాల్లో... అధికారుల ఫోన్ నెంబర్లు

*చిట్యాల రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త:*




గతంలో పోలింగ్ కేంద్రాల్లో నియోజకవర్గం సంఖ్య, పోలింగ్ కేంద్రం సంఖ్య మాత్రమే కనిపించేది. తాజాగా ఈసారి వాటితో పాటు కొత్తగా పోలింగ్ కేంద్రానికి నియమితమైన బూత్ స్థాయి అధికారి(బిఎల్ఓ) పేరు, ఫోన్ నెంబర్‌తో పాటు కంట్రోల్ రూమ్ , సెక్టార్, పోలీస్, సహాయ రిటర్నింగ్ అధికారి, రిటర్నింగ్ అధికారుల ఫోన్‌నెంబర్లు అందరికి కనిపించే విధంగా ద్వారాం వద్ద ఉంటున్నాయి. రెండు వైపులా ఒకవైపు పోలింగ్ కేంద్రం, నియోజకవర్గనెంబర్ మరో వైపు సంబంధిత అధికారుల పేర్లు, చరవాణి, నెంబర్లు రాయిస్తున్నారు. ఎన్నికలకు సంబంధించిన ఏదైనా సమాచారం అందించడానికి తెలియజేయడానికి వీలుగా ఈ అవకాశాన్ని కల్పించారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో మెలగాలి

*త్రిపురారం,26నవంబర్,ప్రభాతవార్త:*



దేశంలోని ప్రజలందరూ రాజ్యాంగ ఫలాలను అనుభవిస్తూ రాజ్యాంగ స్ఫూర్తితో మెలగాలని మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు సత్యప్రభ అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా విద్య ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చి అందరికీ సామాజిక న్యాయం అందించడమే రాజ్యాంగం బాధ్యత అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పవిత్ర గ్రంథంగా అందరూ చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మాధవిలత, అనీఫా, పంచాయతీ కార్యదర్శి గంటే పొంగు అవినాష్,సిఓ కలకొండ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

*కట్టంగూర్, నవంబర్ 26, ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అరుంధతీయ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి భాషపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని నారెగూడెంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భాషపాక చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949, నవంబర్ 26న ఆమోదించడం జరిగిందని, ఇది ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగమని రాజ్యాంగం గురించి ప్రజలందరూ తెలుసుకొని రాజ్యాంగం ప్రకారం మనకు రావాల్సిన హక్కులను సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ యువకులు భాషపాక యాదయ్య,దుప్పెల్లి చిన్న పర్శయ్య, కట్ట నర్సింహ,దుప్పెల్లి సంజీవ శ్రీను,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యాల ప్రశాంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీష్‌రావు

*చిట్యాల రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని ఎలికట్టే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన మండల నాయకులు ఉయ్యాల ప్రశాంత్‌గౌడ్ తన జన్మదినం సందర్భంగా రాష్ట్ర వైద్యారోగ్యశాఖ ఆర్థికశాఖ, మంత్రి తన్నీరు హరీష్‌రావును ఆదివారం హైద్రాబాదులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రశాంత్‌కు శాలువా కప్పి సన్మానించి, మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొందకింది నరేష్‌రెడ్డి, ఉయ్యాల మహేష్ గౌడ్, ఉయ్యాల కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు మండలంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

*మర్రిగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త*

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నేడు మండలంలోని తిరుగండ్లపల్లి, తమ్మడపల్లి, ఎరుగండ్లపల్లి, కొండూరు, మర్రిగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నేపథ్యంలో పర్యటించనున్నట్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

*కేతేపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త:*





శనివారం అర్ధరాత్రి 12.10 ని.లకు టిఎస్ 04ఎఫ్‌సి4203 నెంబరుగల ట్రాక్టర్ డ్రైవర్ దీపక్ కుమార్ వయస్సు 30 సంవత్సరాలు ఇద్దరు ఉప్పలపహాడ్ గ్రామం శివారులో గల చాముండేశ్వరి రైస్‌మిల్లులో వడ్లు అమ్ముకొని వారి సొంతగ్రామం అయిన మంగళతండా కూసుమంచి వెలుతుండగా ఉప్పల పహాడ్ గ్రామానికి వెళ్ళు బ్రిడ్జి దగ్గరికి రాగానే టిఎస్04యుడి6108 అంబులెన్స్ టక్కరు ఇచ్చింది, ఇట్టి ప్రమాదంలో ఎవ్వరికి గాయాలు కాలేదు. ఇంతలో టిఎస్35టి9587 నెంబర్ గల డిసిఎం డ్రైవర్ అంబులెన్స్ వెనకాల నుండి వచ్చి ట్రాక్టర్‌కు టక్కరు ఇవ్వడం ట్రాక్టర్‌పై ఉన్న ఇద్దరు గాయాలు అయి మరణించినారు. తేజావత్ రామ్‌సింగ్ తండ్రి సామ్లా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## ఆధ్యాత్మిక చింతన మనో ఉల్లాసానికి తోడ్పడుతుంది

గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి

*నాగార్జునసాగర్, నవంబర్ 26, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో జి.ఆర్.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప, ఆంజనేయ స్వాములకు అన్న సమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పవిత్రమైన కార్తీకమాసంలో స్వాములు అయ్యప్పస్వామి, ఆంజనేయస్వామి మాల ధరించి నియమ, నిష్టలతో స్వామి వారిపూజలు నిర్వహించి స్వామి కృపకు పాత్రులు కావటం ఆనందదాయకమని అన్నారు. దైవచింతన మనో ఉల్లాసానికి తోడ్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి గురు స్వాములు చిన్న,వాసు, రమణ, కృష్ణ, స్వాములు చిట్టి,ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు హరికృష్ణ, కార్యదర్శి నాగార్జున ట్రెజర్ మయకోటి వినోద్,టి.కె. ప్రకాష్, అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పతి కోసం సతీమణి ఎన్నికల ప్రచారం.

ఇంటింటి ప్రచారంలో మంత్రి జగదీష్ రెడ్డి సతీమణి.

**సూర్యాపేట నవంబర్ 26 ప్రభాతవార్త;** సూర్యాపేట ఎన్నికల ప్రచారంలో భాగంగా సూర్యాపేట బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి ,జగదీష్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఆయన సతీమణి సునిత జగదీష్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.సూర్యాపేట అభివృద్ధికి జగదీష్ రెడ్డి చేస్తున్న ,చేపట్టబోయే కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. సూర్యాపేట ను మరింత అభివృద్ధి చేసేందుకు మరోమారు ఆశీర్వదించాలని కోరారు . సూర్యాపేట అభివృద్ధి విషయానికొస్తే రాష్ట్ర ఏర్పాటుకు ముందు తర్వాత అన్న పద్ధతిలో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు.

# వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

కోదాడ రూరల్,ప్రభాతవార్త:

సమస్యలను మరచిపోయి సంతోషంగా గడిపేందుకు సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని పెన్షనర్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కెఆర్ఆర్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు మంత్రి ప్రగడ, భరత రావులు అన్నారు. ఆదివారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నవంబర్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని, ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు కోరవడిన ఈ రోజుల్లో వృద్ధాప్యంలో సంతోషంగా



గడిపేందుకు ఇటువంటి సామూహిక పుట్టిన రోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. అనంతరం పుట్టిన రోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వై.లక్ష్మీనరసయ్య, జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, చిగురుపాటి వరప్రసాద్‌రావు, వెంకటేశ్వరరావు, భ్రమరాంబ, పందిరి రఘువరప్రసాద్, అమృత రెడ్డి, గడ్డం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలంతా సైనికులలా పని చేయాలి: భాస్కరరావు

అనంతగిరి ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలంతా సైనికులలా పనిచేసి కోదాడ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ విజయానికి కృషి చేయాలని అనంతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ ఇన్చార్జి తుమ్మలపల్లి భాస్కరరావు అన్నారు. ఆదివారం వాయిల, సింగవరం గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామంలో కార్యకర్తలంతా కష్టపడి పనిచేసి మల్లయ్య యాదవ్ విజయానికి కృషి చేసి ఇటీవల గ్రామంలో పార్టీలు మారిన నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో అనంతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు, గ్రామ సర్పంచ్ బుర్రా రజిత, బుర్రా చిన వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ బుర్రా స్రవంతి, పెద్దగొల్ల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకన్న, వార్డు సభ్యులు బొడ్డుపల్లి ప్రవీణ్, మేళ్ళ చెర్వు గురవయ్య, మన్నెం లింగయ్య, మండల యూత్ కార్యదర్శి కంటు శ్రీకాంత్, గ్రామ యూత్ అధ్యక్షుడు బొర్రా యశ్వంత్, బీఆర్ఎస్ నాయకులు కంటు చిన నాగేశ్వరరావు, గూడపూరి పున్నయ్య, కాకాని వెంకటేశ్వర్లు, దేవులప్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



మఠంపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త

మండలవ్యాప_ంగా కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తులు ఆదివారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చౌటపల్లి, ఎదవీడు, మఠంపల్లి, మట్టపల్లి శివాలయాల్లో భక్తులు కార్తీక పౌర్ణమి వేడుకల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు దేవాలయాల్లో కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. మట్టపలి మహాక్షేత్రం లోని శివాలయంలో శ్రీపార్వతి రామలింగేశ్వరస్వామివారి కళ్యాణం, జ్వాలా తోరణం కార్యక్రమాలను శాస్రోక్తంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలనుండి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయాలకు చేరుకొని పూజలల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, అర్చకులు మార్తి దుర్గాప్రసాద్, లక్ష్మి న ర్సి ంహమూర్తి, నాగభూషణం, అర ్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమూల్యమైన ఓటును అమ్ముకోవద్దు

మునగాల, ప్రభాతవార్త :

అమూల్యమైన ఓటు హక్కును అమ్ముకోవద్దని పద్మశాలి సంఘం నాయకులు గద్దె సత్యనారాయణ అన్నారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడు తూ .. ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఎన్నికలో ఓటు హక్కు కీలకమైం దని, ఓటును నోటుతో అమ్ముకోకుండా పవిత్రమైన ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచనతో ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా ఓటును వినియోగించుకున్నట్లు అయితే ఓటరు యొక్క మానసిక సంతృప్తితో పాటు ఓటు సద్వినియోగం చెందుతుందని అన్నారు. రాజకీయ నాయకులు డబ్బులకు మారేతారే తప్ప, ఓటరు మారడనే నానుడి వచ్చే విధంగా ప్రజలే తగిన విధంగా ఓటును వినియోగించుకుని అభ్యర్థి

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

అనంతగిరి ప్రభాతవార్త:



తెలంగాణ శబరిమలగా విరజిల్లుతుఉన్న అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48 రోజుల పాటు భక్తులకు అందించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం 35వ రోజు నిర్వఘ్నం కొనసాగింది. ఆదివారం మొఘలాయికోట వాస్తవ్యులు సింగారెడ్డి కార్తీక్ రెడ్డి, చందనలు వారి పుట్టిన రోజు సందర్భంగా దాతలుగా వ్యవహరించారు. సుమారుగా 150 మంది అయ్యప్పలు స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, యరసాని రవి, పాలిక నరసింహారావు, రామకృష్ణ, అంతయ్య, సతీష్, ఆశీర్వాదం, బాలకృష్ణ, అప్పిరెడ్డి, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో భారీ చేరిక



మునగాల, ప్రభాతవార్త :

మునగాల మండలం కేంద్రంలో బీఆర్ఎస్ సమావేశంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి ఆదివారం భారీగా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ పార్టీ కండువాలు కప్పుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముస్లీం, మైనార్టీ సభ్యులు, ముస్లీం సోదరులు, తదితర రాజకీయ పార్టీ నాయకులు చేరారు. ఈ కార్యక్రమంలో పాషా, సైదా, జాని, హుస్సేన్, నాగుల్‌మీరా, నాగుల్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం



నేరేడుచర్లటౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని రామాపురంలో లయన్ ్సక్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజా ్యంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ ్సక్లబ్ అధ ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, మాజీ రీజియన్ చైర్మన్ సుందరి నాగయ్యలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ పౌరులకు, కులాలకు, మతాలకతీతంగా రూపొందించిన గొప్ప మేధావిడా.బిఆర్.ఆర్‌బేద్కర్ అని తెలిపారు. భారత రాజా ్యంగం లిఖిత రాజ్యాంగం అని ఇది భారత పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం కలి ్పంచిన గొప్ప వ్యక్తి బిఆర్.అంబేద్కర్‌అని కొనియాడారు. భారత రాజా ్యంగంపై అవగాహన కల్పిస్తూ విదా ్యర్థులందరు మీ తల్లిదండ్రుల యొక్క ఓటును ఖచ్చితంగా వేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటప్పయ్య అధ్యక్షత వహించగా లయన్ ్సక్లబ్ ఛార్టర్ట్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, జోన్ చైర్మన్ యడవెల్లి సత్యనారాయణరెడ్డి, మాజీ క్లబ్ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్, క్లబ్ సభ్యులు జి.రంగారెడ్డి, విశ్వనాథ్, రవీందర్‌రెడ్డి, ఎస్‌కె.యూసఫ్, ఉపాధ్యాయులు ఎ.అయోధ్య, పి.భరత్‌కుమార్, వి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



మఠంపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడు మ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామా చార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు పాల్గొన్నారు.

## ఉచిత పథకాలే శ్రీరామ రక్ష

మునగాల, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రజలకు కేసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు శ్రీరామరక్షగా ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయా దవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో తాడ్వాయి, మునగాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ గెలుపు కోసం గ్రామ స్థాయి నుండి ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలన్నారు. కేసిఆర్ ప్రభుత్వం నిరుపేదలకు కావాల్సి న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కటి ప్రవేశపెట్టిందని అన్నారు. గత పాలకులు చేయనటువంటి పనులను కేసిఆర్ చేసి ప్రజలకు సుపరిపాలన అందించారన్నారు. రైతు సంక్షేమం కోసం కేసిఆర్ ముందుండి నడిపిస్తున్నారని అన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రూ.5లక్షల భీమా, కళ్యాణలక్ష్మి, రైతు బంధు, రైతు భీమా, తదితర సంక్షేమ పథకాలు చేపట్టి ప్రతి ఇంటా పథకాలు సమర్ధవంతంగా అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుంకరి అజయ్‌కుమార్, కట్ట సతీష్, రమేష్, తుడుం కృష్ణ, ఎల్.పీ.రామయ్య, ఉపేందర్, ఆంజనేయులు, ఉపేందర్, తొగరు సీతారాములు, పాల్గొన్నారు.

# పోలింగ్‌కు 100 శాతం అధికారులు హాజరు కావాలి




భువనగిరి ప్రభాతవార్త:
పోలింగ్ నిర్వహణలో అధికారులందరూ వంద శాతం తమ బాధ్యతలను నెరవేర్చాలని, ప్రశాంతంగా పారదర్శకంగా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఎన్నికల పరిశీలకులు సూచించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ రోజుకు 72 గంటల ముందు నుండి చేపట్టవలసిన విధులపై జనరల్ అబ్జర్వర్ సి.ఎన్.మహేశ్వరన్, పోలీస్ అబ్జర్వర్ విపుల్ కుమార్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్ కుమార్, నోడల్ బృందాలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వైలెన్స్, వీడియో వీవింగ్ బృందాలు నిరంతర తనిఖీలు చేపట్టాలని, హోటల్‌లు, విశ్రాంతి గృహాలు, బస్, రైల్వే స్టేషన్లు, చౌల్ట్రీ మొదలైన వాటిలో తనిఖీలు నిర్వహించాలని, ఇతర ప్రాంతాల వ్యక్తులు కనబడితే వాళ్లను నియోజకవర్గం నుండి బయటకు పంపాలని, అంతర్ జిల్లా చెక్ పోస్టులను పటిష్టం చేయాలని సూచించారు. మద్యం అక్రమ రవాణా, అమ్మకాలు, పంచడం వంటి కార్యక్రమాలు ఎక్కడా జరగకుండా చూడాలని, ఎక్సైజ్ బృందాలు మిగతా టీముల సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో బ్యాలెట్ గోప్యతను కాపాడేలా చర్యలు ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల నిర్ణీత పరిధిలో బందోబస్తు పకడ్బందీగా అమలు చేయాలని, సెక్టార్ ఆఫీసర్లు పోలింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించాలని అన్నారు. పోలింగ్ రోజు కంట్రోల్ రూముల ద్వారా నిరంతర కమ్యూనికేషన్ పట్ల చర్యలు తీసుకోవాలని, కలెక్టరేటులో పోలింగ్ ప్రక్రియను వెబ్కాస్టింగ్ ద్వారా పరిశీలించాలని తెలిపారు. మీడియాలో అభ్యంతరకర వార్తలు, అపోహలు కలిగించే వార్తల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ప్రిసైడింగ్ ఆఫీసర్లకు మెటీరియల్ పంపిణీ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, హెల్ప్ డెస్కుల ఏర్పాటుతో పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ పంపిణీ, తిరిగి తీసుకోవడం చెక్ లిస్టుల ప్రకారం పక్కాగా నిర్వహించాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ల డైరీలను పోలింగ్ కేంద్రాలలోనే నమోదు చేసేలా సెక్టార్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈవిఎం యంత్రాల భద్రత, క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకొంటున్న చర్యలపై పలు సూచనలు చేస్తూ ఎన్నికల నిర్వహణలో అధికారులందూ వంద శాతం తమ బాధ్యతలను నెరవేర్చాలని, ప్రశాంతంగా, పారదర్శకంగా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఎన్నికల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఓటరు ఎడ్యుకేషన్, ఈవిఎం యంత్రాల మేనేజిమెంట్, పోలింగ్ మెటీరియల్ తరలింపు ఏర్పాట్లు, టీములు, చెక్ పోస్టుల పనితీరు, కలెక్టరేటులో వెబ్కాస్టింగ్ నిర్వహణ, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్, పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలింగ్ ముందు రోజు వాహనాల ఏర్పాటు, వాటికి ఏర్పాటు చేసే జిపిఎస్ విధానం, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో మెటీరియల్ పంపిణీ, హెల్ప్ డెస్క్ ఏర్పాట్లపై వివరించారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర ఎన్నికల నిర్వహణలో భద్రతా బలగాల ఏర్పాట్లను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఆలేరు రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి అమరేందర్, ఎన్నికల వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 30న విద్యాసంస్థలకకు సెలవు

భువనగిరి ప్రభాతవార్త:
రాష్ట్ర శాసన సభకు జరుగనున్న సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు ఈనెల 30వ తేదీ పోలింగ్ రోజున నెగోషియేబుల్ ఇన్స్ట్రుమెంట్ ఆక్ట్ 1881 కింద వేతనంతో కూడిన ప్రభుత్వ సెలవును ప్రకటిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఉత్తర్వులు జారీ చేశారు. పోలింగ్‌కు ఎన్నికల సిబ్బంది ఏర్పాట్లు చేసేందుకు గాను పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్తలు, కళాశాలలకు నవంబర్ 29న కూడా వేతనంతో కూడిన సెలవు ప్రకటించారు.




# తెలంగాణ అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించండి



ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :
తెలంగాణలో సబ్బండ వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం మరోమారు టీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రభుత్వ విఫ్, ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పల్లెపహాడ్, పారుపల్లి కొరటికల్, కప్రాయిపల్లి, రహీంఖాన్‌పేట, టీ.రేపాక, ఉప్పలపహాడ్, మోదుబారిగూడెం, పోతురెడ్డిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో న ు నీ తా మ ు హ ం ద ర్ రె డ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ .. అమలు కానీ హామీలను ఇస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పు దోవ పట్టిస్తుందని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఆమె అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో 10 సంవత్సరాలలో రైతులకు భూగర్భజలాలను పెంచడం కోసం చెక్‌డ్యాములు, ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందన్నారు. కేసిఆర్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేశారని, ప్రతి ఇంటికి ఏదో ఒక రకమైన లబ్ధి చేకూరిందని ఆమె అన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, మండల నాయకులు యాస ఇంద్రారెడ్డి, బాషబోయిన ఉప్పలయ్య, బూడిద రాములు, గడ్డమీది రమేష్, యాస అంజిరెడ్డి, పూలసత్తయ్య, సోలిపురం అరుణ, గడ్డం దశరథగౌడ్, సోలిపురం లక్ష్మీరెడ్డి, లగ్గాని రమేష్‌గౌడ్, గణగాని మాధవి మల్లేశం, బబ్బూరి మాధవి, మండలంలోని అనుబంధ సంఘాల, నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసి గాధరి కిషోర్‌ను గెలిపించండి

## బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్

మోత్కూరు ప్రభాతవార్త:
బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ గెలుపే లక్ష్యంగా 21వ బూత్ పనకబండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ అమలు చచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు ఏ విధంగా చేరుతున్నవి అని తెలుసుకుని, డమ్మి ఈవీఎం ద్వారా కారు గుర్తుకు ఓటు ఎలా వేయాలని మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి, సర్పంచ్ బత్తిని తిరుమలేష్, సింగిల్ విండో డైరెక్టర్ కారుపోతుల ముత్యాలు, యూత్ మండల ప్రధాన కార్యదర్శి బోటిక ధనుంజయ్, గ్రామ శాఖ సోషల్ మీడియా కో.ఆర్డినేటర్, బీఆర్ఎస్వి మండల కార్యదర్శి పొన్నెబోయిన మచ్చగిరి, పొన్నెబెఓయిన నర్సయ్య, బత్తిని సుదర్శన్, బత్తిని మహేష్, లోతుకుంట నాగార్జున, వల్లందాస్ సత్తయ్య, బత్తిని ప్రభాకర్, ఎండి.దస్తగిరి, లోతుకుంట మచ్చగిరి, బత్తిని అంజయ్య, లోతుకుంట శంకరయ్య, వడ్డేపల్లి యాదగిరి, బత్తిని మల్లేష్, లోతుకుంట అనిల్, గురజాల నాగేష్, లోతుకుంట అజయ్, లోతుకుంట నరేందర్, పొన్నెబోయిన నగేష్, కలివేరా రామ నరసయ్య, లోతుకుంట లచ్చయ్య, నల్లబోగుల సురేష్, లోతుకుంట యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

# గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కూతురు అంజనీ రెడ్డి విస్తృ ప్రచారం

కారు గుర్తుకు ఓటు వేయాలని గడపగడపకు ప్రచారం



మోటకొండూర్ ప్రభాతవార్త:
త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో ఆలేరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కూతురు అంజనీ రెడ్డి ఆదివారం గడపగడపకు మహిళలకు బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, ఎంపీటీసీ పోలేపల్లి, జ్యోతిలక్ష్మి స్వామి, సర్పంచ్ సిరిపురం నద్మ, బీస కృష్ణంరాజు, శిరబోయిన నర్సింగ్ యాదవ్, సిరిపురం భాస్కర్, ఎర్ర మల్లేష్, బీస బిక్షపతి, లవన్ రెడ్డి, నరేందర్, గొల్ల రాజు, కరుణాకర్, మహేష్, వేణు, భువన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితునికి అండగా చామల ఉదయ్ చందర్ రెడ్డి



మోటకొండూర్ ప్రభాతవార్త:
మండల పరిధిలోని చాడా గ్రామానికి చెందిన కంకటి రాజు యువకుడు కరోనా సమయంలో అనారోగ్యంతో రెండు కిడ్నీలు చెడిపోవడంతో గత మూడు సంవత్సరాలుగా నరకయాతన అనుభవిస్తున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చామల ఉదయ్ చందర్ రెడ్డి అండగా నిలబడ్డారు. బాధితుని ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పి, మందుల కోసం రూ.5వేలు ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ కిడ్నీ వైద్యులు భూషణ్ రాజుతో మాట్లాడారు. కిడ్నీ మార్పిడి చికిత్స కోసం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కూరేళ్ల నరేష్ గౌడ్, కంకటి నరేష్ గౌడ్, కంకటి రమేష్ గౌడ్, కర్రే ప్రవీణ్, నాంపల్లి భాను తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సంగీత కార్యక్రమం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయంలో కార్తీక మాసంను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు జొన్నలగడ్డ సత్య శ్రీరామ్ బృందం హైద్రాబాద్ వారిచే కర్ణాటక సంగీత కార్యక్రమాన్ని ప్రధాన ఆలయం తూర్పు మాఢవీధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానికులను, భక్తులను ఆకట్టుకుంది.



## ప్రజాస్వామ్య పరిరక్షణపై ఉద్యోగుల ప్రతిజ్ఞ




భువనగిరి ప్రభాతవార్త: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఆదివారం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా, అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపొందించుకొని 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ ఆమోదించడం వలన ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్న వేళ కలెక్టరేటు కార్యాలయంలో ఆయన జనరల్ అబ్జర్వర్ సి.ఎన్.మహేశ్వరన్, పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ రాకేశ్ కుమార్, డిసిపి రాజేశ్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, ఆలేరు రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, భువనగిరి రిటర్నింగ్ అధికారి అమరేందర్, ఎన్నికల వివిధ విభాగాల నోడల్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో భారత సంవిధాన ప్రతిజ్ఞ చేయించారు.

## అనుభవం ఉన్న గాదరి కిషోర్ కుమార్‌ను గెలిపించండి



మోత్కూరు ప్రభాతవార్త: తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్‌కు నియోజకవర్గంపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్నందున మూడోసారి గెలిపించాలని కోరుతూ ఆదివారం రెండవ బూత్ విస్తృతంగా ఇంటింటికి ప్రచారం చేశారు. అభివృద్ధి ఒకపక్క బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అగ్రగామిగా నిలిచిందని, దేశంలోనే ఇలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఈ రాష్ట్రము లేదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ మహిళా సంక్షేమ పథకాలు రైతులకు రైతుబంధు అందిస్తూ రైతుల పాలిట వరంగా నిలిచిందని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రైతుబంధువులని, వారికి ఓటు వేస్తే ప్రతి ఓటు తమ కంట్లో వేలుతో పొడుచుకున్నట్టు అవుతుందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యులు డబ్బేటి శైలజ, బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు సెంటెన్స్ విజయ, పట్టణ మహిళా అధ్యక్షురాలు కట్ట ఇంద్రజ్యోతి, ఓయూ జేఏసీ నాయకులు మరి అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, నీటి సంఘం మాజీ చైర్మన్ నల్ల ప్రభాకర్, బూత్ సభ్యులు బయని రాజు, ఫ్రూట్స్ కిషన్, బోడ శ్రీను, గుంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపాలిటీలో తుంగతుర్తి ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి రోడ్ షో

మోత్కూరు ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు బీఆర్ఎస్ అభ్యర్థి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ భారీ సంఖ్యలో జన సమూహంతో రోడ్ షో సోమవారం నాలుగు గంటలకు నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ తెలిపారు. 5వ జనసమూహంతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున బీఆర్ఎస్ కార్యకర్తలు, బీఆర్ఎస్వి కార్యకర్తలు, యువజన కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వసంతపురంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో బిళ్లకకుదురు రాజు



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలంలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రదర్శిన నిర్వహించారు. ప్రశాంతపురం గ్రామంలో గొంగిడి యువసేన అధ్యక్షుడు బిళ్లకుదురు రాజు ప్రత్యేకంగా క్యాంపెయిన్ నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఉన్నారని, అవి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ నాయకులకు కోరారు. రాజాపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఓటర్లకు చూపిస్తూ జోరుగా సాగింది. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రేగు సిద్దులు, బిల్ల శ్రీనివాసులు, నట్టు తిరుమలేశ, సంధిల భాస్కర్ గౌడ్, ఎర్రగోకుల జస్వంత్, ఎర్ర బాలలక్ష్మి, ఆడెపు రమాదేవి, ఎర్రగోకుల రాజు, మంచాల వీరేశం, చంద్రయ్య, గుర్రం నరసింహులు, మోత్కుపల్లి ప్రవీణ్, చింతల దాస్, నట్టు సిద్దులు, గొల్లపల్లి సాయి, మాడిశెట్టి సత్యనారాయణ, ఎర్రగోకుల కృష్ణ, సకినాలు ఉపేందర్, గుంటి రాజయ్య, సిరిరంగ మహేష్, గజ్జల రాజు, కోయ బాలరాజు, చింతల కోటయ్య, గుర్రం బాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి సాయం



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలం రేణిగుంట గ్రామంలో ఐరేని వెంకట్ నర్సు తండ్రి రోశయ్య మరణించగా ఆదివారం కుటుంబాన్ని పరామర్శించిన స్వాతి చికెన్ సెంటర్ కేదారి 50 కిలోల బియ్యం అందజేసి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ప్రశాంత్, అవినాష్, తిరుపతి, నర్సింలు, శివ, జాంగిర్, నవీన్, సంతోష్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార జోరు పెంచిన ప్రధాన పార్టీలు

వలిగొండ ప్రభాతవార్త: ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ తమ ప్రచార జోరు పెంచారు. బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాద సభ భువనగిరిలో నిర్వహించారు. కేటీఆర్ రోడ్ షో వలిగొండలో నిర్వహించారు. ఆదివారం బీజేపీ అభ్యర్థి భువనగిరిలో కేంద్ర హోం శాఖ మంత్రులు అమిత్ షా సభ నిర్వహించడం జరిగింది. ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటూ వెళుతున్నారు. ఇక కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలను ఇప్పటి వరకు ఎవ్వరు కూడా భువనగిరికి రాలే. ఎన్నికల ప్రచారం 2 రోజుల్లో ముగియనుండగా నేడు ఏకాంగా కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ రోడ్ షక్ష భువనగిరిలో నిర్వహించనున్నారు. ఆయన రోడ్ షో సక్సెస్ చేసే పనిలో పార్టీలోని ముఖ్యనేతలతో సమావేశాలు నిర్వహించి జన సేకరణ పనిలో నిమగ్నమైయ్యారు. ప్రియాంక గాంధీ రోడ్ షో భువనగిరి డాల్ఫిన్ హోటల్ నుండి పట్టణంలోని వినాయక చౌరస్తా వరకు నిర్వహించి అక్కడే ప్రసంగించనున్నారు. ప్రియాంక గాంధీ రోడ్ షోతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జోష్ పెంచనున్నారు. అగ్రనేత ప్రియాంక రోడ్ షక్ష సక్సెస్ చేయాలని తమ ప్రచార రథాల ద్వారా సమాచారం అందించి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయం దగ్గర పడడడంతో అభ్యర్థులు ఎవరి పనిలో వారు నిమగ్నం అయి వారి వారి ప్రయత్నాలు ముమ్మురం చేశారు.




## రాజాపేటలో వైకుంఠ చతుర్దశి పూజలు



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలంలో కార్తీకమాసం అతి ముఖ్యమైన రోజు వైకుంఠ చతుర్దశి సోమవారం రావడంతో భక్తులు విశేష పూజలు నిర్వహించారు. రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మహిళలు పూజలు నిర్వహించిన అనంతరం ఆలయంలో గల ఉసిరి, తులసి, బిల్వ చెట్లకు ప్రత్యేక పూజలు చేశారు. దీపాలని వెలిగించి ఉసిరి దీపాలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ శర్మ వైకుంఠ చతుర్దశి ప్రత్యేకతను వివరించారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో ఎంపికైన చల్లూరి విద్యార్థులు

రాజాపేట ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లాలో నిర్వహించిన 67వ ఎస్‌జిఎఫ్(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) 2023 ఉమ్మడి నల్గొండ జిల్లా అండర్ 17 బాలబాలికల రాష్ట్ర స్థాయి సెలక్షన్‌లో బీర్లా ఓపెన్ మైండ్ స్కూల్ బీబీ నగర్ నుండి రాజాపేట మండలం చల్లూరు గ్రామంకు చెందిన బైరాని దిశాంత్, కే.రాజశేఖర్‌లు8 ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కోచ్ టీ.కిరణ్‌ను పలువురు అభినందించారు.

## తండ్రి గెలుపుకై తనయుడు నిరంతరం ప్రచారం



వలిగొండ ప్రభాతవార్త: ఎన్నికలు దగ్గర పడుతుండడంతో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి తనయుడు కుంభం శ్రీరాం రెడ్డి టికెట్టు కేటాయించిన నాటి నుండి భువనగిరి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని తిరిగి ప్రతి ఒక్కరిని కలిసి ఒక్కసారి నాన్నను గెలిపించండని విజ్ఞప్తి చేశారు. ఆయన ప్రచారం నిర్వహిస్తుండగా ఆయా గ్రామాల యువత ఆయన వెంట నడిచి ఆయా గ్రామాల యువత ఆయన వెంట నడిచి మద్దతు తెలిపి కుంభం గెలుపుకు సహకరిస్తున్నారు. ఆదివారం సాయంత్రం 8 గంటలకు పట్టణంలోని ప్రతి ఇంటికి తిరిగి చెయ్యి గుర్తుపై ఓటు వేసి మన ఊరు బిడ్డను గెలిపించాలని కోరారు. నాన్నను గెలిపిస్తే మన గ్రామం అన్ని హంగులాలతో, అన్ని మౌళిక వసతులు తీరుస్తారని పిలుపునిచ్చారు. ఆయన వెంట పట్టణ యువత, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, కుంభం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కుర్మపల్లిలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

**-ప్రజాప్రతినిధి, నాయకుడిదే పై చేయి -అనుమతులు లేని ఫంక్షన్ హాలుకకు మట్టి తరలింపు**

**-కుంట భూములను సైతం మింగేస్తూ -లక్షల్లో ప్రభుత్వ ఖజానాకు గండి-పట్టించుకోని అధికారులు**





చింతపల్లి ప్రభాతవార్త: చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామ శివారు కెనాల్ మట్టిని అక్రమంగా ఒక ప్రజా ప్రతినిధి భర్త ఎటువంటి అనుమతులు లేకుండా కుర్మేడు గ్రామంలోని ఒక నూతన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నాడు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కుర్మేడు గ్రామంలోని కుంట భూములను నింపుతూ యాదేచ్చగా మట్టితో పుడుస్తున్నారు. వందల ఏండ్ల నుండి చెరువు శిఖం పూరే కుంటగా పిలవబడుతున్న కుంటలను, కట్టలను పుడుస్తూ ఇండ్ల నిర్మాణాలు, ఫంక్షన్ హాల్లను నిరిస్మస్తున్నా వారికి మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడి మట్టి మాఫియాను అడ్డుకునేవారే లేరా అని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. కురంపల్లి గ్రామంలో రోజు రోజు జోరుగా మట్టి మాఫియగా రెచ్చిపోతుంది. ఆ గ్రామ శివారులో గల కెనాల్ మట్టి గుట్టలుగా ఉన్నా మట్టి కుప్పలు మాఫియా చేతుల్లో కరిగిపోతున్నాయి. రాత్రి, పగలు మట్టి మాఫియా కొనసాగడంతో గ్రామం నుండి వెళ్లే ప్రధాన రహదారులు పూర్తిగా గుంతల మాయంగా మారుతున్నాయి. ఇక్కడి నుండి తరలించిన మట్టిని కుర్మేడు గ్రామంలోని సర్వే నెంబర్లు 84/85/86 ప్రభుత్వ శిఖం భూమలలోని పూరే కుంటను మింగుతూ అక్రమంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణనానికి, ఇండ్ల నిర్మాణాలకు తరలిస్తున్నారు. గ్రామంఒల పూరె కుంటగా పిలువ బడుతూ వందల ఏండ్ల నుండి నీటిని నిల్వ చేస్తూ పంట పొలాలకు, బోరు బావులకు నీటిని అందిస్తున్న కుంటను కొందరు మట్టి తినే మాఫియా కాసులకు కక్కుర్తి పడి ప్రజల జీవనాధిని, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ మట్టితో కుంటలను, చెరువులను సైతం నామరూపాలు లేకుండా మింగేతున్న ప్రభుత్వ అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏ మాత్రం పట్టించుకోవడంపై ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అదికారులు స్పందించి అక్రమ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి అడ్డుకట్ట వేసి, ప్రభుత్వ భూములు, కుంటలను అక్రమార్కుల చేతిలో పడకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా జ్వాలా తోరణ ఉత్సవం

మేళ్ళచెరువు నవంబర్ 26 ప్రభాతవార్త: స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం కార్తీకమాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగాకార్తీక పూర్ణిమ సందర్భంగా జ్వాలా తోరణఉత్సవం, ఆకాశదీపోత్సవం, దీపారాధనలు,మహా కార్తీకదీపోత్సవం, ప్రదోషకాల పంచామృత అభిషేకములు,బిల్వఅర్చనలు,గుడిసేవలు,అన్నప్రసాదవితరణ,కార్తీక విశేష అర్చనలుఅత్యంత ఘనంగా జరిగాయి.శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో,దుర్గాదేవి ఆలయంలో,సాయిబాబా ఆలయంలో,సీతారామ ఆలయంలో,అరకల గణపతి ఆలయంలో,సంతానసోమేశ్వర ఆలయంలో, అన్నపూర్ణ శివాలయంలో, శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, అయ్యప్ప ఆలయంలో,శ్రీలక్ష్మీతిరుపతమ్మ ఆలయంలో,శ్రీవీరబ్రహ్మేంద్ర ఆలయంలో,శ్రీనగర్ కాలనీలోగల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జ్వాలా తోరణములు,ఆకాశదీపోత్సవం,దీపారాధనలు,కార్తీకదామోదర అభిషేకములు,గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,భానుకిరణ్శర్మ,ప్రసాదాచార్యులు,మోపానకృష్ణమాచార్యులు,సురేంద్రశర్మ,సుధాకర్శర్మ,వెంకటప్రసాదాచార్యులు,వాసుదేవా

# కార్తీక పౌర్ణమికి ముస్తాబైన ఆలయాలు





నేరేడుచర్లటౌన్ ప్రభాతవార్త: ఈనెల 27న జరుపుకోనున్న కార్తీక పౌర్ణమికి నేరేడుచర్ల పట్టణం,మండలంలోని ఆలయాలను ఆలయ కమిటీలు ముస్తాబు చేశారు.నేరేడు చర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం, మండలంలోని బూర్గులతండా గ్రామపంచాయితీ పరిధిలోని సోమప్ప దేవాలయంలో కార్తీక పౌర్ణమికి వచ్చే భక్తుల కోసం కావలసిన ఏర్పాట్లను పూర్తి చేశారు.భక్తులు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించుకోవడానికి, కార్తీక దీపాలు వెలిగించడానికి అత్యధిక సంఖ్యలో వచ్చే మహిళ భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చేశారు.ఆలయ ఆవరణలో కార్తీకదీపాలు వెలిగించేందుకు సులువగా ఉండేవిధంగా బెంచీలనుఏర్పాటు చేశారు.ఆలయాలకు మండల,పట్టణం నుండే కాకుండా పరిసర మండలాల నుండి భక్తులు సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొననున్నందున కావలసిన ఏర్పాట్లను తీర్థ ప్రసాదాలను అందించడానికి సర్వం సిద్ధం చేశారు.సోమప్ప దేవాలయం సమీపంలో మూసీనదిలో భక్తులు పుణ్య స్నానాలుచేసి ఆలయాన్ని సందర్శించే విధంగా కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు పర్యవేక్షించారు. నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ

## మానవ హక్కుల వేదిక కరపత్రాల ఆవిష్కరణ

నేరేడుచర్లటౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త: ప్రతి మనిషికి ఓటు అనే హక్కును మనం రాజ్యాంగం ద్వారా కల్పించుకున్నాం.ప్రతి మనిషికి ఒకే విలువను విధించడమే లక్ష్యం అని రాజ్యాంగ నిర్మాతడా.బిఆర్.అంబేద్కర్ సూక్తిని ఆధారంగా చేసుకొని మానవ హక్కుల వేదిక రూపొందించిన కరపత్రాన్ని ఆదివారం నేరేడుచర్లలో ఆవిష్కరించారు.ఏదో ఒకరాయలే అని ఓటెయ్యకండి ఆలోచించి వేయండి అని ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదికజిల్లా అధ్యక్షులు చింతమళ్ల గురవయ్య,ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి వీరస్వామి,అద్దంకి దశరథ,వాస పల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## రిటైర్డ్ హెడ్ మాస్టర్ హనుమంతరావు మృతి

హుజూర్నగర్టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త



హుజూర్నగర్ పట్టణానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ వంగవీటి హనుమంతరావు (79) ఆకస్మికంగా ఆదివారం మృతి చెందారు.హనుమంతరావు హుజూర్నగర్ ఆర్యవైశ్య సంఘానికి అనుబంధంగా ఉన్న ఆవోపా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు.ప్రతి సంవత్సరం పేద ఆర్యవైశ్య విద్యార్థులకు, మహిళలకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించడంలో ఆయన ఎప్పుడు ముందున్నారు.హనుమంతరావు మృతివల్ల పట్టణఆర్యవైశ్య సంఘం, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు,రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లసంఘం వారు సంతాపం వ్యక్తం చేశారు.


## సిపిఐ మండల కన్వీనర్గా కందుల




హుజూర్నగర్రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త

హుజూర్నగర్ సిపిఐ పార్టీ మండల కన్వీనర్గా కందుల వెంకటేశ్వర్లును ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు.ఆదివారంహుజూర్నగర్లోని సిపిఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలం లోని అమరవరం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు సిపిఐ సహాయ కార్యదర్శిగాఉంటూ పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి మండల కన్వీనర్గా ఎన్ను కున్నట్లు తెలిపారు.సిపిఐ పార్టీ క్రమశిక్షణకు,విలువలకు కట్టుబడి ఉంటుందన్నారు.వ్యక్తులకు ప్రాధాన్యత ఉండదని,పార్టీ సిద్ధాంతానికి కట్టుబడటమే ముఖ్య మని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు,జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్,సిపిఐ పట్టణ కార్యదర్శిగుండు వెంకటేశ్వర్లు,గుజ్జుల శంభిరెడ్డి,జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవిత్రోత్సవాలు



హుజూర్నగర్రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆదివారం మూడవరోజు పవిత్రోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి నిత్యారాధన,చతుస్థానార్చన, మూలమంత్రహోమం, నిత్యపూర్ణాహుతి,మూల మూర్తులకు పంచవింశతి కలశస్థాపన, తిరుమంజనం చతుస్థానార్చన,నిత్యహోమం,తీర్థప్రసాదగోష్టిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎంపి లక్ష్మణరావు,చైర్మన్ గండు సైదులు,అర్చకులు ముడుంబై హరీష్కుమారాచార్యులు, మనోహరాచార్యులు, స్థానాచార్యులు ముడుంబై శ్రీనివాసాచార్యులు, పవన్కుమారాచార్యులు,లక్ష్మీనర్సింహాచార్యులు,వినోద్కుమారాచార్యులు,గోవిందరెడ్డి,కిరణ్గౌడ్,రమేష్, ఉపేందర్,భక్తులు,ఆలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# 60 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ ములుగుకు చేసిన అభివృద్ధి ఏమిటి ?

**సిఎం కేసిఆర్ ఒక్కడే చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ సాధించాడు**

**ములుగును అభివృద్ధి చేసింది సిఎం కేసిఆర్**

**గిరిజనులకు పోడు పట్టాలిచ్చిన ఘనత కేసిఆర్‌దే**

**రెండు సార్లు గెలిచిన సీతక్క చేసిన అభివృద్ధి ఏది ?**

**రైతు బంధు పథకం రేపటి నుండి ఖాతాల్లో జమ అవుతాయి**

**వెంకటాపూర్‌లో ఇంటింటా ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి**

*ములుగు, నవంబర్ 26, ప్రభాతవార్త :*

60 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ తన పాలనలో ములుగు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏంటని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. వెంకటాపూర్ మండలంలోని ఇంచెంచెర్వుపల్లి, పాపయ్యపల్లె, సింగరకుంట పల్లె, నర్సాపూర్, రాజేశ్వర్ రావు పల్లె, కేశవాపూర్, చాతరాజు పల్లె, తిమ్మాపూర్, పాలంపేట, జవహర్ నగర్, లింగాపూర్ తదితర గ్రామాల్లో ఆమె ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు, యువతీ యువకులు, మహిళలు



కోలాటాలు, డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికి తమ అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ములుగు జిల్లాను జిల్లాగా ప్రకటించి అభివృద్ధి చేసింది సిఎం కేసిఆర్ అని ఆమె పేర్కొన్నారు. 20 ఏళ్ల అనుభవం ఉండి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సీతక్క ములుగు నియోజకవర్గానికి చేయాల్సి న పని గురించి కనీసం ఏనాడు అయినా కేసిఆర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చిందా, అభివృద్ధిని పట్టించుకుందా అని ప్రశ్నించారు. ఇచ్చిన మాట కోసం సచ్చే దాకా పనిచేసే అటువంటి తత్వం నాదని, నా కుటుంబం నాకు నేర్పిందని, నన్ను మీరంతా ఆశీర్వదించి ఓటు వేయాలని, భారీ మెజార్టీతో గెలిపించాలని నాగ జ్యోతి కోరారు. కొత్తగా కేసిఆర్ ప్రవేశపెట్ట బోయే పథకాలతో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి కేసిఆర్ బీమా పథకంలో రూ. 5 లక్షలు ఇస్తారని, ప్రతి కుటుంబానికి సన్న బియ్యం ఇస్తారని ఆసరా పెన్షన్ రూ. 5016 లు, దివ్యాంగులకు రూ. 6016 లు, మహిళలకు రూ. 3 వేలు నెల నెల సహాయం అందిస్తామని, గ్యాస్ సిలిండర్ రూ. 400 లకే ఇస్తామని నాగజ్యోతి తెలిపారు. కేసిఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జవహర్ నగర్ గ్రామంలో వివిధ పార్టీల్లో 150 మంది బిఆర్ఎస్ లో చేరారని ఆమె అన్నారు. ములుగులో స్థానికంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ కేసిఆర్ ములుగును జిల్లా గా చేసి అభివృద్ధి చేశారని, మల్లంపల్లిని మండలంగా ప్రకటించా రని, ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ చేయడం, ములుగును మున్సిపాలిటీగా చేయడం, ఏటూరు నాగారం లో ఫైర్ స్టేషన్‌ను మంజూరు చేయడం జరిగిందని జ్యోతక్క పేర్కొన్నారు. కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ఇంటింటా ప్రచారం చేయాలని



ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి సాంబారి సమ్మారావు, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు లింగాల రమణా రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూర్యనేని మురళీధర్ రావు, సూర్యనేని ప్రసాద్ రావు, జిల్లా నాయకులు మల్క రమేష్, మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ తండ రమేష్, డిసిసిబి డైరెక్టర్ ఎర్రబెల్లి గోపాల్ రావు, ఎంపీటీసీ గోపు స్వప్న వాసుదేవ రెడ్డి, జవహర్ నగర్ సర్పంచ్ శనిగరపు రమ రమేష్, రాజేశ్వర్‌పల్లె సర్పంచ్ వేములపల్లి రమ రవీందర్, లక్ష్మీదేవిపేట సర్పంచ్ గట్టు కుమారస్వామి, పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ మాద్గుల రమేష్, నాయకులు కూరేళ్ల రామాచారి తదితరులు పాల్గొన్నారు.


# నేడు కార్తీక పౌర్ణమి

**- ఓ వైపు వ్రతాలు.. మరోవైపు దీపారాధనలు..**

**- ఆలయాల్లో పూజలకు ఏర్పాట్లు**

*పరకాల- ప్రభాతవార్త*

కార్తీక మాసంలో వచ్చే కార్తీక పౌర్ణమికి ప్రత్యేక విశిష్టత ఉంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న శివ, వైష్ణవ, శక్తి పీఠాలన్ని మారుమ్రోగనున్నాయి. ప్రధానంగా కార్తీక సోమవారం రోజే కార్తీక పౌర్ణమి రావడంతో మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో ఆలయాలన్ని కార్తీక దీపాలతో కార్తీక శోభ సంతరించుకోనున్నాయి. సూర్యోదయానికి ముందే మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపాలు వెలి గించేందుకు ఆయా ప్రాంతాల్లోని శివాలయాలకు చేరు కుంటారు. దీంతో ఆలయాలన్ని కార్తీక దీపకాంతులతో వెలు గొందనున్నాయి. ఆలయ ప్రాంగ ణంలో మట్టి ప్రమిదలు, ఉసిరికాయ, నిమ్మ కాయ పరిదల్లోనూ మరికొందరు పిండి ప్రమి దల్లోనూ నెయ్యి, నువ్వుల నూనెతో దీపాలు వెలిగించి తమ కోర్కోలు తీర్చాలని, కొందరు. కోర్కెలు తీరాయని మరికొందరు మొక్కు కుంటారు. ముఖ్యంగా శివునికి ప్రీతిపాత్రమైన జ్వాల తోరణ కార్యక్రమం రాత్రి 7గంటల నుంచి ఆల యాల్లో వైభవోపేతంగా చేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని చూసేం దుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరళిరావడంతో ఆలయాల లోపద ఆలయాల ఆరుబయట ప్రాంతాల్లో ఉండి జ్వాలాతోరణ కార్యక్రమం కనులారా చూసేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. కాగా శివాలయాలతో పాటు వైష్ణవ అమ్మవారి ఆలయాలు, తదితర దేవాలయాల్లో కూడా మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపాలను వెలిగిస్తారు. పౌర్ణమిని పురస్క రించుకొని ఆలయాల్లో ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రభిషేకం, కుంకుమార్చన, మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు ఆల యాల ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. మహిళలు తలస్నాహనాలు చేసి సూర్యోదయానికి ముందు సూరోదయనంతరం సమీప శివాలయాల్లో దీపాలను వెలిగించేందుకు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకుంటారు. ప్రాధానంగా కార్తీక పౌర్ణమి రోజు పరకాల పట్టణంలోని భవాణి కుంకుమేశ్వరస్వామి ఆలయం, శివాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కోమాళ్లపల్లి సంపత్‌కుమార్‌శర్మ,



వెంకటేష్‌కుమార్‌శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు తదితర కార్యక్రమాలు నిర్వహి స్తారు. అలాగే గుడిమిట్ట శివాలయం, భక్తాంజ నేయ స్వామి ఆలయం, దక్షిణముఖ అంజనేయ స్వామి దేవాలయం, కన్యకా పరమేశ్వరి ఆలయం, సాయిబాబా దేవాలయంలో కార్తీకపౌర్ణమి దీపోత్సవం జ్వాలాతోరణ కార్యక్ర మాలు నిర్వహిస్తారు. అన్ని ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఓటుహక్కు ద్వారా రాజ్యాంగాన్ని రక్షించండి

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 ప్రభాతవార్త :*

ప్రపంచ చరిత్ర జ్ఞానపుటల్లో డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రాజ్యాంగానికి ప్రత్యేకస్థానం ఉందని అంబేద్కర్ ఆశయ సాధన సారథులు ఆచార్య సమ్మయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశ త్రివర్ణ పథకానికి ప్రతీ రూపము డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, దేశ ప్రజల ఆత్మగౌరవం, భారతదేశ త్రివర్ణ పథకం, దేశ ప్రజల రక్షణ భారత రాజ్యాంగం, అవివేకపు ఆలోచనలు అంతర్ భూభాగంలో కలిపివేయగల శక్తి అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని అక్షరాలకు కలదని, సామాన్యులకు ఓటువేసే హక్కు అంబేద్కర్ కల్పించగా సామాన్యుల ఓట్లతో చలామణి అవుతున్న నాయకులు రాజ్యాంగ సంస్మరణ సవరణల అమలు కృషిని పెడచెవి పెడుతున్నారని, సర్వజాతి మానవాళికి జాతీయ పతాకం ఎంత ప్రధానమో రాజ్యాంగ హక్కుల ప్రతిరూపం కూడా అంతే ముఖ్యం అన్నారు. నేను సైతం రాజ్యాంగ రక్షణలో పోరాట యోధునిలా శక్తివంచన లేకుండా కృషి సల్పగల సమర్థవంతమైన పాత్ర పోసించగలనని ఆశిస్తూ అలాంటి ఆచరణ అమలుకోసం మనమందరం సిద్ధంగా ఉండాలన్నారు.



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

*మహబూబాబాద్,నవంబర్26,ప్రభాతవార్త*



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొంది ంచేందుకు అనేక కష్టాలు పడ్డాడన్నారు. దేశంలోనే సబ్బండ వర్గాలను దృష్టిలో ఉంచుకొని అందరికి సమన్యాయం జరిగే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద శశి, తప్పెట్ల వీరన్న, వాసం ఆనంద్, భీమా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎర్రబెల్లి మాలతి

*రాయపర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త*



మండలంలోని ఏకేతండా, బాలు నాయక్ తండా, సుభాష్ తండా, గణేష్ కుంట తండా లలో ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు కోడలు ఎర్రబెల్లి మాలతి ఇంటింటా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, భూక్యా గోవింద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు

*గూడూరు, నవంబర్ 26, ప్రభాతవార్త*



ఎన్నికల వేళ ప్రజల ముందుకొచ్చి కల్లబొల్లి హామీలు వల్లిస్తున్న కాంగ్రెస్, బిజెపిల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని గుండెంగ ప్రాంతంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చావు నోట్లో తల దూర్చి తెలంగాణాను సాధించి ఈ పదేళ్ల పాలనలో రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేసిన సిఎం కెసిఆర్ ప్రభుత్వాన్నే తిరిగి రాష్ట్రంలో ఏర్పాటు చేసుకోవాలని కోరారు. బిఆర్ఎస్‌ను గెలిపించుకోకుంటే రాష్ట్రం అంధకారంలో మునిగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థితో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, ఎండి కాసిం, ఆరె వీరన్న, బోడ కిషన్, ముక్కా లక్ష్మణ్‌రావు, సురేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాల్లో పోలీసుల కవాతు

*గంగారం, నవంబర్ 26, ప్రభాతవార్త*



మండలం లోని మడగూడ, గంగారం గ్రామాల్లో ఆదివారం గంగారం పోలీసులు కేంద్ర సాయుధ బల గాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దిలీప్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భరోసా కల్పించేందుకు పోలీసు బలగాలు గ్రామాల్లో కవాతు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. మండల ప్రజలు ఈనెల 30న జరిగే ఎన్నికల పోలింగ్‌లో నిర్భయంగా పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ఆరూరికే బ్రహ్మరథం పట్టిన మండల ప్రజలు

హసన్పర్తి నవంబర్ 26 (ప్రభాతవార్త):

ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో 66వ డివిజన్ హసన్పర్తి మండల ప్రజలు ఆరూరి రమేష్ కు భ్రమరతం పడుతున్నారు. ఎన్నికల ప్రచార సభలకు గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఆరోరి రమేష్ విజయాన్ని ఆకాంక్షిస్తూ బతుకమ్మలతో స్వాగతం పలుకు తున్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి రమేష్ మాట్లాడుతూ డివిజన్లో సుమారు 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నట్లు తెలిపారు అంతేకాకుండా కిడ్స్ క్రాస్ నుంచి అనంతసాగర్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం సైతం సాంక్షన్ చేసుకొని ఉన్నామని గుర్తు చేశారు ప్రజలు మరోసారి అత్యధిక మెజారిటీతో



తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇతర పార్టీ నాయకులు మేము వస్తే అన్నీ చేస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నప్పటికీ తాను మాత్రం చేసిన అభివృద్ధిని చూడమని కోరుతున్నానని కోరారు. కల్లిబిల్లి మాటలు చెప్పే నాయకులను నమ్మి సమగ్రంగా జరుగుతున్న అభివృద్ధికి ఆటంకాలు కలిగించవద్దని రాబోయే 30వ తారీకు జరిగే ఎన్నికల్లో గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాలిశెట్టి శ్రీధర్, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ లలిత యాదవ్, ఏనుగుల రాకేష్ రెడ్డి, కందుకూరి చంద్రమోహన్, ఏసంత్సరం సురేందర్ రెడ్డి, పిట్టల కుమార స్వామి, గోపరాజు యాదగిరి, గోపరాజు నరసయ్య, గోపరాజు డాన్స్ కుమార్ స్వామి, మండల పార్టీ అధ్యక్షుడు రజిని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తేనెటీగల పెంపకంపై ఎస్.ఆర్ యూనివర్సిటీ విద్యార్థులచే ప్రదర్శన

ఎల్కతుర్తి నవంబర్ 26 (ప్రభాతవార్త):



ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామీణ వ్యవసాయ కృషి కార్యక్రమంలో భాగంగా ఆర్.ఎ.పి.డ.బ్లు ఎస్.ఆర్ యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థులు వి.లయ, బి.సుస్మిత, ఆ.అమృత శర్వాని, డి.కీర్తి, డి.పూజిత, జిమనిషా పాల్గొన్నారు. దామెర గ్రామ ప్రజలకు తేనెటీగల పెంపకం, సంబందించిన పెట్టుబడి, రాబడి, కలిగే లాభాలను గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధ్యాపకులు సిహెచ్. సుచిత్ కుమార్, డా.రాథోడ్ లాల్ సింగ్, మాట్లాడుతూ తేనెటీగల పెంపకం అనేది తక్కువ పెట్టుబడి ఎక్కువ రాబడితో కూడిన వ్యవసాయ అనుబంధ వ్యవస్థ అని, దీని వల్ల తేనె మాత్రమే కాదు, అనేక తేనెటీగ సంబంధిత పదార్థాలు రాబట్టు కోవచ్చని తేనెటీగలు చేసే పరాపరాగ సంపర్కము ద్వారా పంట ఉత్పత్తి కూడా పెంచుకోవచ్చని గ్రామ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చాలా మంది రైతులు, గ్రామ సర్పంచ్ శ్రీ రవీందర్ రెడ్డి పాలక వర్గం పాల్గొని, విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసించారు.

# కరెంట్‌పై మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి 'ఖబడ్దార్'

**-రైతు సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**-తన హయాంలోనే మండలంలో అభివృద్ధి**

**-మండలంలో జోరుగా కొనసాగిన పెద్ది ప్రచారం**

చెన్నారావుపేట, నవంబర్ 26, (ప్రభాతవార్త)

కరెంటు సరఫరాపై ఇప్పటి వరకు స్పష్టత లేక పూటకో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి ఖబడ్దార్



అంటూ నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. మూడో విడత ఎన్నికల ప్రచారం మండలంలోని పాపయ్యపేట, బోజర్వు, పుల్లయ్యబోడుతండా, తిమ్మరాయినిపహాడ్, జోజిపేటనారాయణతండా, రాజీవ్‌నగర్‌కాలనీ, లింగ్యతండా, అక్కల్‌చెడ



చెన్నారావుపేట, పాతముగ్దుంపురం గ్రామాల్లో ఆదివారం కొనసాగింది. ఆయా గ్రామాలు, గిరిజన తండాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిని బోనాలు బతుకమ్మలతో స్వాగతించారు. అలాగే తిమ్మరాయిని పహాడ్‌లో గ్రామ సర్పంచ్ కొండవీటి పావని ప్రదీప్ కుమార్‌ల ఆధ్వర్యంలో గజ మాలతో సన్మానించగా గ్రామ సమీపంలోని పంట పొలాల వద్ద మహిళా కూలీలతో పెద్ది ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రైతులకు 24గంటల ఉచిత కరెంటుతో పాటు రైతుబంధు, రైతు భీమా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దే అన్నారు. అలాంటిది అవగాహన లేక రైతులకు మూడు గంటల విద్యుత్ సరఫరా ఇస్తామని కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి వాఖ్యలను ప్రజలు తమ ఓటుతో తిప్పికొడు తారన్నారు. కాంగ్రెస్ పార్టీలో నేటికి ఎలాంటి స్పష్టమైన హామీలు లేవన్నారు. ముఖ్యమంత్రి కోసమే ఎంతో మంది పోటీ పడుతున్నారన్నారు. రాష్ట్రానికి కేసిఆర్ అని తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని పేర్కొన్నారు.

**-కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం....**

నాడు దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ఏమిలేదన్నారు. హత్యారాజకీయాలు, అరాచకాలు రాజ్యమేలేటివన్నారు. పదువులు ఉన్నా లేకున్నా తన జీవితం ఎల్లప్పుడు ప్రజాసేవకే అంకితం అన్నారు. అంతే తప్పా ఈ మండలానికి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి కేవలం ఎన్నికల ముందే గ్రామాలకు వస్తాడ న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రవీందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పత్తినాయక్, బాల్నె వెంకన్న, బుర్రి తిరుపతి, బద్దునాయక్, కుండె మల్లయ్య, తూటి శ్రీనివాస్, ఎండి రఫీ, రాంరెడ్డి, కంది కృష్ణ చైతన్య, సర్పంచ్‌లు లక్ష్మి విజయ భిక్షపతి, సమ్మునాయక్, పావని ప్రదీప్ కుమార్, విజయరాణి బాలజోజి, అరుణ వీరాసింగ్, లావణ్య సాంబ య్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అందరూ ఓటింగ్‌లో పాల్గొనాలి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 (ప్రభాతవార్త :



ఓటు మన హక్కు.. ఓటు వేయాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిది కాబట్టి ఈనెల30న జరిగే శాసనసభ ఎన్నికలలో ఓటర్లందరూ పాల్గొనాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు విజ్ఞప్తిచేశారు. యూని వర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థులతో కలిసి అందరూ ఓటు వేయాలనే అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ అర్బన్ ప్రాంతంలో ఓటింగ్ 50నుంచి 60శాతం మధ్యనే జరుగుతుందని, విద్యావంతులు ఉన్న ప్రాంతాలలో కూడా ఓటింగ్ జరగకపోవడం ప్రజాస్వామ్యా నికి మంచిది కాదని, అందరూ ఓటింగ్‌లో పాల్గొనాలని, ప్రలోభాలకు లొంగకుండా ఓటువేసి ప్రజా స్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మొదటి సారి ఓటుహక్కు పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయులకు అండగా ఉంటా....

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు....**

తొర్రూరు,నవంబర్ 26,(ప్రభాతవార్త,

ప్రైవేటు ఉపాధ్యాయులకు అండగా ఉంటానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.ఆదివారం స్థానిక ఎల్‌వైఆర్ గార్డెన్‌లో దయాకర్ రావు గెలుపే లక్ష్యంగా ప్రైవేటు స్కూల్స్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రైవేటు స్కూల్స్ యజమాన్యం, ఉపాధ్యా యుని, ఉపాధ్యా యులు ప్రతి ఒక్కరు దయన్న గెలుపుకు సహకరి స్తామని వారి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి దయాకర్ రావు మాట్లాడుతూ మీరంతా చదువు కున్న మేధావులని బిఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు ప్రభుత్వం వచ్చాక తేడాను మీరు గమనించాలని కావున రాబోయే ఎన్నికల్లో మంచి చేసిన ప్రభుత్వాన్ని ఎనుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.తొర్రూరు పట్ట ణానికి చేసిన అభివృద్ధి పనులను గుర్తించాలని



ఇప్పటికే తొర్రూరును ఆర్‌డిఓ డివిజన్, మున్సిపాలిటీ, వందపడకల ఆసు పత్రిని తీసుకొచ్చామని రాబోయే రోజుల్లో ఇంజ నీరింగ్ కళాశాల కూడ తీసుకొ స్తామని కరోనా సమయంలో ప్రతి ప్రైవేటు ఉపాధ్యా యులకు నిత్య వసర సరుకులు పంపిణీ చేశానని ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డ్స్ ఇప్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.అదే విధంగా ఇప్పటికి స్థలం ఉండి ఇల్లు కట్టుకున్న వాళ్ళకి ఐదు లక్షల గృహలక్ష్మి పథకం కిందా ఇస్తామని అలాగే మైనార్టీ బీసీలకి బిసి బంధు,దళితులకు దళిత బంధు,గిరిజనులకు గిరిజన బంధు ఇప్పిస్తానని ఆయన హామి ఇచ్చారు.మాయ మాటలు చెప్పే కా ంగ్రెస్ అభ్యర్థిని మోసపూరిత వాగ్దానలు చేస్తున్నారని కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇప్పటికే ప్రజలు మోసపోయామని గుర్తిస్తున్నారన్నారు. అలాంటి దుస్థితి మన దగ్గర రాకుండా చూసు కోవాలని అభివృద్ధి చేసిన ప్రభుత్వానికి మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వికాస్, లిటిల్‌ప్లవర్, ఆర్యభట్ట, అభ్యాయస్, రత్న, పిఎస్ఆర్,స్కూల్స్ కర స్పాండెంట్లు తాళ్లపల్లి రమేష్,హనుమాండ్ల దేవేందర్ రెడ్డి,నీలకుర్తి మధుకర్‌రెడ్డి,నరేష్ రెడ్డి,రమేష్, పొనుగోటి సోమేశ్వర రావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రేడియాలజిస్ట్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎస్సార్ డయాగ్నోస్టిక్ అధినేత

ప్రభాతవార్త- సుబేదారి:



తెలంగాణ రాష్ట్ర రేడియాలజిస్ట్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎస్సార్ డయాగ్నోస్టిక్ సెంటర్ అధినేత డాక్టర్ తాళ్ల రవిగౌడ్ ఎన్నిక య్యారు. తన కార్యాలయంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్య క్షులు బొనగాని యాదగిరి గౌడ్ వారిని సన్మానించారు. ఈ కార్యక్ర మంలో తాళ్లరవిగౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తన యొక్క బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా గౌడ సంఘం నాయకులు బత్తిని రమేష్‌గౌడ్, పెరుమాండ్ల అనిల్‌గౌడ్, కంకటి సాగర్‌గౌడ్, నాగపూరి బాణుప్రకాష్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

# హామీలు అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం



## మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 26:**

బీఅర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో పూర్తిగా విఫలమైందని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి విమర్శించారు. గురువారం నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా హాలియా మున్సిపాలిటీలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ బీఅర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితులకు భూ పంపిణీ, నిరుద్యోగ భృతి, ముస్లింలకు రిజర్వేన్లు తదితర హామీలను అమలుపరచడంలో విఫలమైందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఈప్రభుత్వం కూడా కాళేశ్వరం ప్రాజెక్టు లాగానే కుంగిపోతుందన్నారు. గత 36 సంవత్సరాలుగా ప్రజలకు సేవ చశానని, అనేక అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ గ్రామాన చేశానని ప్రజలు కూడా తమ హృదయాల్లో అదరించారని ఇదే స్పూర్తితో జైవీర్‌రెడ్డికి అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. అదే విధంగా అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్టంలో ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టోలో ఇచ్చిన 6 గ్యారెంటీలు 500లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసార వ్యవసాయ కూలీలకు 12వేలు, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఎకరానికి రైతు బంధు రైతులకు, కౌలు రైతులకు 15వేలు, మహిళలకు నెలకు 2500, రాజీవ్ అరోగ్య శ్రీ కింది 10 లక్షల అరోగ్య శ్రీ భీమా తదితర హామీలను అమలు పరుస్తామన్నారు. అదే విధంగా ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాల భర్తీ, అమరుల తల్లి తండ్రులకు 25వేల ఫించన్, అమరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 250 చం.గ. ఇంటి స్థలం, 18ఏళ్ల పైబడిన విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్, తదితర హామీలను అమలుపరుస్తామని హామీ ఇచ్చారు. ఈఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటితో గెలిపించాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు అనుముల మండలంలోని



కొట్టాల, చల్మారెడ్డిగూడెం, నాయుడుపాలెం, హాజారీగూడెం గ్రామాల్లో జైవీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారా న్ని విస్తృతంగా నిర్వహించారు. మహిళలు, యువవకులు, ప్రజలు హారతులు, డప్పులు, కోలాటాలు, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అదే విదంగా హాలియాలో క్రేన్ సహాయంతో భారీ గజమాలతో జైవీర్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, కుందూరు వెంకట్‌రెడ్డి, చింతల చంద్రారెడ్డి, మందా నరేందర్‌రెడ్డి, మందా నర్సిరెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, గౌని సుధారాణి, అన్నెపాక శ్రీను, పిల్లి అంజనేయులు, రావుల శ్రీను, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, రావుల రాంబాబు, మజార్ మొయినుద్దీన్, నకిరేకంటి సైదులు, చల్లా మట్టారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, సాజీద్, శేఖర్‌రాజు, కొంగరి రమణయ్య, నాయపాండు, మునిగళ్ల కృష్ణ, శివబాబు, గంజి సాయి, బొబ్బిళ్ల ఆంజనేయులు, భువనగిరి రాము, యాదరి తదితరులున్నారు.

# అధికారంలోకి వచ్చేంది కాంగ్రెస్ ప్రభుత్వమే : కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**మార్పు మొదలైంది.. కాంగ్రెస్ తుఫాన్ వీస్తోంది..**

**ప్రజా ఆశీర్వాదంతో గెలుపు ఖాయం**

**బీబీనగర్, నవంబర్ 26 ప్రభాతవార్త**

అధికారంలోకి వచ్చేంది కాంగ్రెస్ ప్రభుత్వమేనని భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం పక్కా అని భువనగిరి నియోజవకర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ, మండల పరిధిలోని కొండమడుగు గ్రామాల్లో ఆదివారం జరిగిన ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేసిఆర్ పచ్చి అబద్దాలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. బిఆర్ఎస్ పార్టీ, కేసిఆర్ మాటలు నమ్మవద్దన్నారు. 1200 మంది బలిదానాలు చూసి చెలించి పోయిన సోనియమ్మ తెలంగాణ ఇస్తే వచ్చిన తెలంగాణ కల్వకుంట్ల కుటుంబ పాలన హాస్తాల్లో బందీ అయ్యి ఓదన్నారు. దొరల తెలంగాణ పోయి ప్రజల తెలంగాణ రావాలంటన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కలలను నాశనం చేసిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును పక్కన పెట్టిందని విమర్శించారు. మూడు ఎకరాల భూమి దళిత బంధు, రుణమాఫీ, డబుల్ బెడ్ రూం ఇండ్లు, పంట నష్టం, ఇంటికో ఉద్యోగం, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని గద్దెనెక్కి మాట తప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలులో విఫలమైందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే పైళ్ల ఘోరంగా విఫలం చెందాడన్నారు. ఓడినా ప్రజల పక్షాన ఉంటూ ఈ ప్రాంత ప్రజలకు అండగా నిలిచానని, ఒక్క సారి సేవ చేసే అవకాశం కల్పించేలా ప్రజలు ఆశీర్వాదం కావాలని ఆయన వేడుకున్నారు. ఈ సందర్భంగా కుంభం సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, ప్రమోద్‌కుమార్, గోళి నరేందర్‌రెడ్డి, పంజాల వెంకటేశం, పంజాల పెంటయ్య, టంటం రఘు, భార్గవ్, లక్ష్మయ్య, జహాంగీర్, బెండ ప్రవీణ్, తాళ్ల శ్రీనివాస్, సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, మాజీ సర్పంచు సుర్వి వేణుగౌడ్, మాజీ ఎంపిటిసి దేశం ముత్యాలు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, పంజాల ఆంజనేయులు, చంద్రగాని కొడంల్, ఎండి.అబేద్ అలీ, శ్రీనివాస్, శ్రీధర్, అప్రోజ్ అలీ, శ్రీరాం, బాషబోయిన రమేష్, అరిగె వెంకటేశం, పోచయ్య, తోట మహేష్, కడెం బక్కయ్య, పెంటబోయిన రాము, దూసరి నరసింహా, మంద పెంటయ్య, పంపణాళజకతో అప్రమత్తంగా ఉంటున్నారు. ఇవన్నీ సాఫీగా సాగేలా కమిటీలు నియమించి నమ్మకమైన నేతలు, బంధువులకు కుటుంబ సభ్యులకు ఇంచార్జీ బాధ్యతలు అప్పగించారు.





# ఎమ్మెల్యే కిషోర్‌కు మద్దతుగా ప్రచారం

**తిరుమలగిరి 26 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని 4వ వార్డులో ఈ నెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ నాయకులు సంయుక్తంగా ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల గురించి, మెనిఫెస్టోను ఓటర్లకు వివరిస్తూ తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తిరుమలగిరి మున్సిపాల్టీ మండల నాయకులు, కార్యకర్తలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపాల్టీ కో ఆప్షన్ మెంబర్ మరియు 315 బూత్ ఇన్‌చార్జి బత్తుల శ్రీధర్‌రావు, తిరుపెల్లి వీరన్న, కృష్ణమూర్తి, సాయిలు, రాజు, వికాస్, ప్రభుదాస్, పాష, కిరణ్‌కుమార్, సంతోష్(చింటు), సాయి, మహేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం అందించిన ఆయుధం ఓటు

**ఓటుహక్కుసదస్సులో డీఆర్డీవో కాళిందిని**




**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

ప్రతి పౌరునికి ఓటు అనే వజ్రాయుధాన్ని రాజ్యాంగం కల్పించింది అని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి కాళిందిని పేర్కొన్నారు. రాజ్యాంగం అందించిన అవకాశాలతో ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చర్లపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 'రాజ్యాంగ దినోత్సవం-ఓటు హక్కుపై సదస్సు నిర్వహించారు. జిల్లాక్షేత్ర ప్రచార అధికారి జి.కోటేశ్వర్‌రావు అధ్యక్షత వహించిన ఈ సదస్సులో డీఅర్డీవో మాట్లాడుతూ యువతులు స్వతంత్రంగా ఎదగాలని, అందుకు రాజ్యాంగం అవకాశాలు ఇస్తోందని పేర్కొన్నారు. కేవలం ఉద్యోగం కోసం కాకుండా పారిశ్రామికవేత్తలు గా ఎదగాలని విద్యార్థులను కోరారు. ప్రజలచేతిలో ఓటు వజ్రాయుధం అని క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వరరావు పేర్కొన్నారు.ప్రతీ ఓటరూ నవంబరు 30న ఓటు వేయాలని కోరారు.ఓటు విలువను ఇంట్లో అందరికీ వివరించాలని అధ్యపకురాలు హైమావతి విద్యార్థులకు సూచించారు. రాజ్యాంగ రచన చరిత్ర, విశిష్ట లక్షణాలు గురుంచి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 'రాజ్యాంగం-ఓటు హక్కు ' అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థులతో రాజ్యంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులతో పాటు అధ్యాపకులు జి.స్వాతి, పి.లక్ష్మి పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో.... జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పీ సిఈఓ యన్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వై. శ్రీనివాస్‌రెడ్డి, యం.డి.ముజీబుద్దీన్, రామకృష్ణ, కె.రాంబాబు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

**జెడ్‌పి సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి**

**చందంపేట, 26నవంబర్, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య పద్ధతిలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం చందంపేట మండలం గన్నేర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చెంచు కాలనీలో ఓటు హక్కు వినియోగం, ఓటువల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటింగ్ తక్కువగా నమోదైన పోలింగ్ కేంద్రాల పరిధిలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు , అందులో భాగంగా ఓటరు చైతన్యం,అవగాహన కోసం చేపడుతున్న స్వీప్ ఎన్నికల ప్రచార కార్యక్రమాల ద్వారా యువ ఓటర్లు మేధావులు,విద్యావేత్తలు, మహిళలు,యువతకు గిరిజన ప్రాంతాలలో విస్తృత కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ప్రజలంతా చైతన్యవంతులై ఎలాంటి డబ్బు,మద్యం కానుకలకు ఆశపడి ప్రలోభాలకు లొంగి తమ ఓటును దుర్వినియోగం చేసుకోకుండా ,ప్రజా స్వామ్యంలో పోటిలో ఉన్న, మనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసే ముందు ఆ వ్యక్తి మన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారా, సమస్యల పరిష్కారానికి మార్గం చేపే వ్యక్తులకు , మన ప్రజలకు సేవ చేస్తారా అనే గుణగణాలను పరిశీలించి, స్వఛ్ఛంధంగా సేవ చేసేవారికి తమ ఓటు వేయాలని ఆయన సూచించారు.ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారు కూడా తమ ఓటు వినియోగించుకునేలా చెంచు సభ్యులు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం స్వీప్ దేవరకొండ నియోజకవర్గ నోడల్ అధికారి బెనర్జి,తహసీల్దార్ రాములు, ఎంపిడివో రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

